ఆదిలాబాద్, హైదరాబాద్
శుక్రవారం 31 అక్టోబర్ 2025
సంపుటి: 18
సంచిక: 235
పేజీలు: 12
వెల: రూ.5
ప్రజాజ్యోతి
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No : TELTEL/2008/24799
Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL

STATUE OF UNITY
एक भारत, श्रेष्ठ भारत

# ఐక్యతా దినోత్సవం

అక్టోబర్ 31

सत्यमेव जयते
Government of India

## 150వ జయంతి సందర్భంగా
## సర్దార్ వల్లభాయ్ పటేల్ ను
## స్మరించుకుంటున్న దేశ ప్రజలు



భారతదేశ ఉక్కు మనిషికి పుష్పాంజలి ఘటించి
జాతినుద్దేశించి ప్రసంగించనున్న
ప్రధానమంత్రి
శ్రీ నరేంద్ర మోదీ

ఈ ఐక్యతా దినోత్సవం సందర్భంగా మన జిల్లాలో ఏర్పాటు చేసిన
'ఐక్యత కోసం పరుగు'లో పెద్దసంఖ్యలో పాల్గొని...
ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ భావనను మరింత దృఢపరుద్దాం

### ఐక్యతా దినోత్సవ కార్యక్రమాలు

- ఐక్యతా కవాతు
- బ్రాస్ బ్యాండ్ ప్రదర్శనలు
- గుర్రాలు, జాగిలాలు, ఒంటెల దళాల ప్రదర్శన
- మహిళా కళాకారులచే మార్షల్ ఆర్ట్స్ విన్యాసాలు
- బీఎస్ఎఫ్ జాగిలాల ప్రదర్శన (దేశీయ జాతి)
- సాహస రైడర్ల విన్యాస ప్రదర్శన
- పాఠశాల బ్యాండ్ల ప్రదర్శన
- భారత వైమానిక దళ విన్యాసాలు
- "లోహ్-పురుష్"- సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం ఆధారంగా నాటక ప్రదర్శన
- ఐక్యతా వెలుగుల పండగ వేడుక
- భారత్ పర్వ్ కింద నవంబర్ 1 నుండి 15 వరకు రాష్ట్రాల్లో ప్రదర్శనలు



"జాతిని ఏకం చేయడంలో సర్దార్ పటేల్
అందించిన అద్వితీయ సహకారాన్ని
ఐక్యతా దినోత్సవం గౌరవిస్తుంది.
మన సమాజంలో ఐక్యతా భావాన్ని
ఈ పండగ బలోపేతం చేయుగాక."

- నరేంద్ర మోదీ

CBC 19101/13/0022/2526

తేదీ: శుక్రవారం, 31, అక్టోబర్ 2025
వేదిక: పరేడ్ గ్రౌండ్, ఐక్యతా మూర్తి, ఏక్తా నగర్, గుజరాత్
సమయం: ఉదయం 7.00 గంటల నుంచి

ఈ కార్యక్రమం డీడీ న్యూస్ ప్రత్యక్ష ప్రసారం అవుతుంది

# సంపాదకీయం

## సహాయ,పునరావాసం తక్షణ కర్తవ్యం కావాలి !

మొంథా తుఫాన్ సృష్టించిన బీభత్సం అంతా ఇంతా కాదు. వాగులు, వంకలు చెరువులు ఏరులయ్యాయి. వేల ఎకరాల్లో పంటలు మునిగాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వరి, పత్తి, మక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయారు. వర్షం వచ్చినా వరదలు వచ్చినా, తుఫాన్లు వచ్చినా తొలుత నష్టపోయేది మాత్రం రైతన్నలే. ఇరు తెలుగు రాష్ట్రాల్లో రైతులు భారీగా నష్టపోయారు. పంటలు నీటమునిగాయి. వరిచేలు నీట మునిగింది. కొన్నిచోట్ల ఆరపోసిన ధాన్యం కొట్టుకు పోయింది. కోతదశకు వచ్చిన పంట నేలకొరిగింది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వేల ఎకరాల వరకూ వరి పంటకు నష్టం జరిగినట్లు ప్రాథమికంగా అధికారులు గుర్తించారు. నేలకు ఒరిగిన పంటను పైకి లేపి కట్టలుగా కట్టాలని అధికారులు సూచించారు. కోతకు సిద్ధంగా ఉన్న సమయంలో పంట నేలవాలడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. అరటి పంటలు సైతం దెబ్బతిన్నాయి. ఇప్పుడు ప్రభుత్వాలు తొలుత ఆదుకోవాల్సింది రైతన్నలనే. నివేదికలతో ఆలస్యం చేయకుండా రైతులను తొలుత ఆదుకోవాలి. నీరు చేరడంతో నానిన పంటలను కొనుగోలు చేయాలి. మునిగిన పంటలకు వెంటనే పరిహారం చెల్లిచాలి. దెబ్బతిన్న రోడ్లను యుద్ధప్రాతిపదికన పూడ్చాలి. అతిభారీ వర్షాలతో వాగులు,వంకలు ఉగ్రరూపం తో ప్రవహిస్తున్నాయి. శ్రీశైలం ప్రాజెక్టు సమీపంలో, పాతాళగంగ దారిలో కొండచరియలు విరిగిపడ్డాయి. నల్లమలలోనూ చెరువులు, కుంటలు నీటితో నిండిపోయాయి. చెరువులు నిండుకుండల్లా తయారయ్యాయి. వందల గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో తీరం దాటిన మొంథా తీవ్ర తుపాను.. అతిభారీ వర్షాలు, బలమైన గాలులతో ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాల్ని ముంచేసింది. ఇటు తెలంగానలో ఖమ్మం, వరంగల్, సిద్దిపేట, కరీంనగర్ జిల్లాలను ముంచెత్తింది. ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి, కృష్ణా, విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లోనూ భారీవర్షాలతో వాగులు పొంగి ప్రవహించడంతో జనజీవనం అతలాకుతలం అయ్యింది. సముద్రం 20-30 మీటర్లు ముందు కొచ్చింది. వందల గ్రామాల్లో విద్యుత్తు స్తంభాలు నేలవాలడంతో సరఫరా స్తంభించింది. ప్రభుత్వ చర్యలతో చాలాచోట్ల పునరుద్ధరించారు. సాధారణ స్థితికి రావడానికి మరికొంత కాలం పట్టవచ్చు. తీరప్రాంత మండలాల్లో గాలుల దెబ్బకు చెట్లు, విద్యుత్తు స్తంభాలు నేలకొరిగాయి. కొన్నిచోట్ల ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయి. గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. కోల్‌కతా-చెన్నై జాతీయరహదారిపై రాకపోకలు నిలిచాయి. ముందే ముప్పును గుర్తించి చాలామందిని పునరావాస కేంద్రాలకు తరలించారు. నంద్యాల పట్టణం మధ్యలో ప్రవహించే కుందూనది, మద్దిలేరు, చామకాలువ కూడా ఉప్పొంగడంతో పలు ప్రాంతాలు జలమయ మయ్యాయి. శ్రీశైలం-హైదరాబాద్ మార్గంలో సున్నిపెంట దాటిన తర్వాత కొండ చరియలు విరిగిపడ్డాయి. పలు గ్రామాల్లో విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో అంధకారం నెలకొంది. భారీ వృక్షాలు నేలకూలి రహదారులకు అడ్డంగా పడడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. భారీ వర్షాలకు జలాశయంలో పెద్దఎత్తున నీరు చేరడంతో విజయనగరం జిల్లా పరిధిలోని తాటిపూడి రిజర్వాయరు గేట్లు ఎత్తేశారు. ఆ నీటి ఉధృతికి విశాఖ జిల్లా భీమిలి మండలంలోని గోస్తనీ నది పరీవాహక ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. గత వారం రోజుల పాటు ప్రజలను గజగజలాడించిన మొంథా తుఫాను ప్రభావం ఉపశమించడంతో, ప్రమాదం నుండి బయట పడ్డామని ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. మొంథా తుపాను ప్రభావంతో తెలంగాణలోని పలు చోట్ల భారీ వర్షాలు కురిసాయి. తుఫాన్ ప్రభావంతో పలు జిల్లాల్లో భారీగా వర్షాలు అతలాకుతలం చేశాయి. వాగులు, వంకలు ఉదృతంగా ప్రవహిస్తున్నాయి. భారీ వరదలతో రోడ్లు కొట్టుకుపోయి రాకపోకలు నిలిచిపోయాయి. పలు ప్రాంతాలను వరదనీరు ముంచెత్తింది. వరద నీరుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మొంథా తుఫాన్ ప్రభావంతో వరంగల్, హన్మకొండ, జనగాం, యాదాద్రి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీచేసారు. ఉమ్మడి వరంగల్ జిల్లాపై మొంథా తుఫాన్ పంజా విసిరింది. భారీ వర్షాలతో వరంగల్‌లో రహదారులు నీట మునిగాయి. ఖమ్మం జిల్లాలోని కొణిజర్ల మండలం తీగల బంజర వద్ద పగిడేరు వాగు ఉధృతంగా పారడంతో 20 గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. ఇప్పుడు ప్రభుత్వాలు పునరుద్ధరణ చర్యలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలి. రాజకీయాలు పక్కన పెట్టి క్షేత్రస్తాయిలో నష్టం అంచనాలు వేసి సహాయ, పునరావాస కార్యక్రమాలు ముమ్మరం చేయాలి. రోడ్లను మరమ్మత్తులు చేసి రాకపోకలు పునరుద్ధరించాలి. పంటల నష్టాలను అంచనా వేసి రైతులకు ముందుగా తాత్కాలిక ఉపశమనం కలిగించాలి. ఇళ్లు వాకిళ్లు కొట్టుకుపోయిన వారిని గుర్తించి వారికి నిత్యావసరాలతో పాటు జీవనోపాధి కింది పరిహారం అందించాలి. యుద్ధప్రాతిపదికన ఇవి చేపడితే తప్ప ప్రజలు కోలుకోలేరు. ప్రభుత్వాలు వెంటనే ఈ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలి. కేంద్రం కూడా నివేదికల కోసం ఎదురు చూడకుండా ముందుగా తక్షణ సాయంగా కొంత డబ్బును రాష్ట్రాలకు అందించాలి. అవసరమైతే గ్రామాల వారిగా బాధజతులను గుర్తించి అక్కడిక్కడే పరిహారం చెల్లింపులు చేయాలి. గతంలో లాగా నెలల తరబడి వేచిచూసే ధోరణికి స్వస్తి పలకాలి.

### ఫీజు బకాయిలు అడిగితే విజిలెన్స్ దాడులా?

మూడవపేజీ తరువాయి..

విద్యార్థులు, సిబ్బంది ధైర్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. 6 గ్యారంటీలు ఇస్తామని ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏం చేయాలి? మాట తప్పిన కాంగ్రెస్ నేతలపై విజిలెన్స్ దాడులు చేస్తారా? ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో 15 లక్షల మంది విద్యార్థులు అల్లాడుతున్నా సోయి లేదా? అని ప్రశ్నించారు. సర్టిఫికెట్లు రాక, ఉద్యోగాల్లో చేరలేక, ఉన్నత చదువులకు వెళ్లలేక విద్యార్థులు ఆందోళన పడుతున్నరన్నారు. నాలుగేళ్లుగా ఫీజు బకాయిలు చెల్లించకపోతే విద్యా సంస్థలు నడిచేదెలా? అధ్యాపకులకు జీతభత్యాలు, అ÷-దదె, మెయింటెనెన్స్ ఛార్జీలు చెల్లించేదెలా? అని నిలదీశారు. ఫీజు రీయంబర్స్ మెంట్ పథకానికి తూట్లు పొడుస్తున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పోయే రోజులు దగ్గరపడ్డాయన్నారు. ఫీజు బకాయిల కోసం ఎందాకైనా పోరాడాన్నారు. కాలేజీలు, విద్యార్థుల పోరాటానికి బీజేపీ సంపూర్ణ మద్దతిస్తుందన్నారు.

# జిన్‌పింగ్‌తో భేటీ అద్భుతం


మూడవపేజీ తరువాయి..

దక్షిణ కొరియా వేదికగా వీరిద్దరూ గురువారం భేటీ అయ్యారు. దాదాపు రెండు గంటల పాటు అంతర్గతంగా సమావేశమైన వీరు పలు కీలక అంశాలపై చర్చలు జరిపారు. జిన్‌పింగ్‌తో భేటీ అనంతరం ట్రంప్ కీలక ప్రకటన చేశారు. చైనాపై టారిఫ్‌లను 10శాతం మేర తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. జిన్‌పింగ్ తో భేటీ అద్భుతంగా జరిగింది. మా సమావేశంలో పలు అంశాలు చర్చకు వచ్చాయి. జిన్‌పింగ్‌తో ట్రంప్ భేటీకి దక్షిణకొరియాలోని బూసాన్ నగరంలో గల అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు వేదికైంది. విమానాశ్రయంలో వీరిద్దరూ సమావేశమవడంపై కొంతమంది ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అయితే, షెడ్యూల్ కారణాల వల్లే మీటింగ్‌ను ఇక్కడ ఏర్పాటు చేయాల్సి వచ్చిందని అధికారిక వర్గాలు వెల్లడించాయి. వాస్తవానికి ట్రంప్ బుధవారమే దక్షిణకొరియా నుంచి వెళ్లిపోవాల్సింది. దానికంటే ముందు నిన్న సాయంత్రం జిన్‌పింగ్‌తో భేటీ అవ్వాలని అమెరికా అధ్యక్షుడు భావించారు. సమయాభావం కారణంగా సమావేశాన్ని గురువారం ఉదయానికి మార్చారు. చివరి నిమిషంలో నిర్ణయం తీసుకోవడంతో.. ఎయిర్‌పోర్టులోనే భేటీకి ఏర్పాట్లు చేసినట్లు తెలుస్తోంది. ఈ సమావేశం అనంతరం దక్షిణ కొరియా నుంచి ట్రంప్ వెళ్లిపోయారు. ఫెంటనిల్ తయారీలో వాడే ముడి ఉత్పత్తుల రవాణాను కట్టడి చేసేందుకు జిన్‌పింగ్ తీవ్రంగా శ్రమిస్తారని నేను విశ్వసిస్తున్నా. అందుకే ఫెంటనిల్ పేరుతో చైనాపై విధించిన 20శాతం సుంకాలను 10శాతానికి తగ్గిస్తున్నా. దీంతో బీజింగ్‌పై మొత్తం టారిఫ్‌లు 57శాతం నుంచి 47శాతానికి దిగి రానున్నాయి. ఇక, అమెరికా సోయాబీన్ ఉత్పత్తుల కొనుగోళ్లను చైనా తక్షణమే పునరుద్ధరించేందుకు అంగీకారం కుదిరిందని ట్రంప్ వెల్లడించారు. అరుదైన ఖనిజాలకు సంబంధించిన సమస్య కూడా పరిష్కారమైందని అమెరికా అధ్యక్షుడు ఈ సందర్భంగా తెలిపారు. ఇకపై చైనా నుంచి అమెరికాకు అరుదైన ఖనిజాల ఎగుమతులకు ఎలాంటి ఇబ్బంది ఉండబోదన్నారు. ఈ ఖనిజాలను ఏడాది పాటు అగ్రరాజ్యానికి ఎగుమతి చేసేలా ఇరుదేశాల మధ్య ఒప్పందం కుదిరింది. ఈ అరుదైన ఖనిజాల కారణంగానే ఇటీవల ట్రంప్ చైనాపై 100శాతం సుంకాల హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే. తాజా డీల్‌తో బీజింగ్‌కు ఊరట లభించినట్లయ్యింది. ఇక చైనాతో త్వరలోనే వాణిజ్య ఒప్పందం కూడా కుదరనున్నట్లు ట్రంప్ సంకేతాలిచ్చారు. ఈ సందర్భంగా చైనా అధ్యక్షుడిపై ట్రంప్ ప్రశంసలు కురిపించారు. జిన్‌పింగ్ గొప్ప నేత అని, ఆయనకు 10కి 12 మార్కులు ఇస్తానని అన్నారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధం నా అమెరికాతో కలిసి పనిచేసేందుకు చైనా అంగీకరించినట్లు తెలిపారు. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో తాను చైనాలో పర్యటిస్తానని వెల్లడించారు. ఆ తర్వాత వీలు చూసుకుని జిన్‌పింగ్ కూడా అమెరికాకు వస్తారని అన్నారు.

# నేడు తెలంగాణ కేబినేట్ విస్తరణ

మూడవపేజీ తరువాయి..

కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేసింది. ఈ మూడు మంత్రి పదవుల్లో మైనారిటీ వర్గానికి చెందిన వ్యక్తికి అవకాశం ఇవ్వాలని హైకమాండ్ భావించింది. ఈ



క్రమంలో మాజీ క్రికెటర్ అజారుద్దీన్ పేరును అధిష్టానం ఖరారు చేసింది. అజారుద్దీన్‌కు హోం, మైనారిటీ శాఖ ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇక మంత్రివర్గంలో మరో రెండు ఖాళీలకు అధిష్టానం ఎప్పుడు గ్రీన్ సిగ్నల్ ఇస్తుందో చూడాలి మరి. కాగా.. మైనారిటీని మంత్రివర్గంలోకి తీసుకోవాలని ఎప్పటి నుంచో ఆలోచన ఉందని.. అందులో భాగంగానే అజారుద్దీన్ కేబినెట్‌లోకి తీసుకుంటున్నట్లు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ చెప్పిన విషయం తెలిసిందే. అయితే తనకు హామీ ఇచ్చి పక్కన పెట్టారని రాజగోపాల్ రెడ్డి పదేపదే విమర్శలు చేస్తున్నా ఆయనకు మాత్రం అవకాశం దక్కకపోవడం గమనార్హం.

# అజారుద్దీన్‌పై ఎందుకీ అక్కసు

మూడవపేజీ తరువాయి..

భట్టి విక్రమార్క ఆరోపించారు. అజారుద్దీన్ హైదరాబాద్ బిడ్డ అని, మన కీర్తిపతాకలను రెపరెపలాడించిన వ్యక్తి అని పేర్కొన్నారు. అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోవద్దని లేఖలు రాస్తున్నారు. దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చిన క్రీడాకారుడని అన్నారు. దేశ ఔన్నత్యాన్ని ప్రపంచపటంలో నిలబెట్టారు. ఆయన్ను కేబినెట్‌లోకి తీసుకుంటే ఎవరైనా స్వాగతించాలి. కానీ.. మంత్రివర్గంలోకి తీసుకోవద్దని లేఖ రాయడం దురదృష్టకరం అంటూ విమర్శించారు. భారత రాష్ట్ర సమితిని గెలిపించడంలో భాగంగానే భాజపా నేతలు లేఖ రాశారు. పార్లమెంటు ఎన్నికల్లో భాజపాకు భారాస సహకరించింది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భాజపా ఎలాగూ గెలవదు కాబట్టి బలహీన వ్యక్తిని నిలబెట్టింది. అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోకుండా గవర్నర్‌పైనా ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియాతో అన్నారు. ఇంతకన్నా దారుణం ఏముంటుందన్నారు. మైనార్టీలకు బిజెపి వ్యతిరేకమని వేరుగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు.నాడు భారత క్రికెట్ జట్టుకు అజారుద్దీన్ సేవలందించారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ గుర్తుచేశారు.

## జూబ్లీహిల్స్ ఓటర్లను ప్రభావితం చేసే చర్య

మూడవపేజీ తరువాయి..

అజారుద్దీన్ గతంలో జూబ్లీహిల్స్‌లో పోటీ చేశారని భాజపా నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. మంత్రివర్గ విస్తరణను ఆపాలని సీఈవోను కోరారు. తెలంగాణ భాజపా నేతలు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్‌రెడ్డిని కలిశారు. మంత్రివర్గ విస్తరణకు అనుమతి ఇవ్వొద్దని ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తోందని అందులో పేర్కొన్నారు. మంత్రివర్గంలోకి అజారుద్దీన్‌ను తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల నిర్ణయించారు. ఈ నెల 31న విస్తరణకు అవకాశం ఉందని, అజారుద్దీన్‌కు ఏఐసీసీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందని సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. కొందరు మంత్రుల శాఖల్లో మార్పులు జరగవచ్చని కూడా తెలుస్తోంది. ఈక్రమంలో సీఈవోను భాజపా నేతలు కలిసి ఫిర్యాదు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వడంపై బీజేపీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్, మర్రి శశిధర్ రెడ్డితో పలువురు బీజేపీ ప్రతినిధులు ఎన్నికల అధికారులను కలిసి ఫిర్యాదు చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల వేళ అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వడం ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకే వస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కోడ్ ఉల్లంఘించారని ఆరోపించారు.

# వరంగల్ ముంపు ప్రాంతాల్లో పోలీస్ సేవలు

మూడవపేజీ తరువాయి..

అనేక ప్రాంతాలు నీటమునిగాయి. ఈ క్రమంలో జిల్లాలో వరదలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముంపు ప్రాంతాల్లో ఉన్న వారిని వెంటనే సురక్షిత ప్రాంతానికి తరలించాలని అన్నారు. వరంగల్ జిల్లాకు వెళ్లనున్న సీఎం... వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించనున్నారు. నేడు వరంగల్, హుస్నాబాద్ ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించనున్నారు. కాగా.. వరంగల్ నగరాన్ని మొంథా తుపాను అతలాకుతలం చేసింది. భారీ వర్షాలకు జనజీవనం స్తంభించింది. అనేక ప్రాంతాలు వరద నీటిలో చిక్కుకున్నాయి. వరంగల్ నగరంలోని 30 ముంపు కాలనీలతో పాటు హనుమకొండలోని 15 ముంపు కాలనీవాసులను సురక్షితంగా పునరావాస కేంద్రాలకు డిజాస్టర్ సిబ్బంది తరలించింది. హనుమకొండలో మూడు పునరావాస కేంద్రాలు, వరంగల్లో 9 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 1200 మందిని సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలించారు. గ్రేటర్ పరిధిలో ఏడు ప్రత్యేక బృందాలను వరంగల్ మహా నగర పాలక సంస్థ కమిషనర్ ఏర్పాటు చేసింది. ఏడు బృందాల ద్వారా సహాయ చర్యలను సిబ్బంది చేపట్టింది. మరోవైపు భారీ వర్షం నేపథ్యంలో పాఠశాలలకు జిల్లా కలెక్టర్ సెలవు ప్రకటించారు.

# రైతులకు వేదన మిగిల్చిన తుఫాన్

మూడవపేజీ తరువాయి..

కురిసిన వర్షాలు, జరిగిన నష్టాన్ని జిల్లా కలెక్టర్లు సీఎంకు వివరించారు. దెబ్బతిన్న పంటలు, రహదారులకు సంబంధించిన ప్రాథమిక వివరాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.కేంద్ర ప్రభుత్వం నుంచి పొందే వరదసాయం అంశాలపై అధికారులతో సీఎం చర్చించారు. శుక్రవారం వరంగల్, హుస్నాబాద్ ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహిస్తానని సీఎం రేవంత్ తెలిపారు. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఇవాల్టి వరంగల్ పర్యటనను వాయిదా వేసుకున్నట్లు చెప్పారు. తుపాను ప్రభావిత జిల్లాల ఇన్‌ఛార్జ్ మంత్రులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని.. దానికి అవసరమైన అన్ని ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని సీఎం తెలిపారు. మొంథా తుఫాన్ ప్రభావంతో రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. 16 జిల్లాలపై తుఫాను ప్రభావం ఉంటుందని తెలిపారు. దీనిపై ముందస్తు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. రోడ్లపై బ్రిడ్జిలు, లోలెవల్ కాజ్‌వేల వద్ద వరద నీరు నిలిచినా, రోడ్లు దెబ్బతిన్నా.. ట్రాఫిక్‌ను డైవర్ట్ చేయాలని అధికారులకు సీఎం రేవంత్ సూచించారు. అవసరమైతే తప్ప ప్రజలు రోడ్లపైకి రాకుండా అవగాహన కల్పించాలని తెలిపారు. అవసరమైనచోట అత్యవసర వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వరంగల్‌లో తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో అవసరమైన చోట హైడ్రా సేవలను వినియోగించుకోవాలని చెప్పారు. 24 గంటలు ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించాలని అధికారులను ఆదేశించారు. అధికారులతో సమన్వయం చేసుకుని ఉమ్మడి జిల్లాల మంత్రులు, కలెక్టర్లను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. అలాగే.. కలెక్టర్లు ఎప్పటికప్పుడు సమాచారాన్ని సంబంధింత జిల్లా ఇంచార్జ్ మంత్రికి తెలియజేయాలని పేర్కొన్నారు. కాలువలు, వాగులు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో స్థానిక ప్రజలను అప్రమత్తం చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. ప్రాజెక్టుల ఇన్ ఎ÷-లో, అవుట్ ఎ÷-లో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని వివరించారు. ప్రాణనష్టం, పశు నష్టం, పంట నష్టం జరగకుండా అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ఏ ఒక్కరి ప్రాణాలకు నష్టం జరగడానికి వీల్లేదని తేల్చి చెప్పారు. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఇవాల్టి వరంగల్ ఆకస్మిక పర్యటన వాయిదా వేసుకున్నట్లు రేవంత్ వెల్లడించారు.

## టీజీ సెట్ - 2025 దరఖాస్తు గడువును పొడగింపు

మూడవపేజీ తరువాయి..

అపరాధ రుసుము లేకుండా వచ్చే నెల 6వ తేదీలోగా ఫీజు చెల్లించి, దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. రూ.1500 అపరాధ రుసుముతో 14వ తేదీ వరకు, రూ.2000 అపరాధ రుసుముతో 19వ తేదీ వరకు, రూ.3000 అపరాధ రుసుముతో 21వ తేదీ వరకు చెల్లించవచ్చని పేర్కొన్నారు. వచ్చే నెల 26వ తేదీ నుంచి 28వ తేదీ వరకు దరఖాస్తులు ఎడిట్ చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లు వివరించారు. డిసెంబర్ 3వ తేదీ నుంచి అభ్యర్థులు తమ హాల్‌టికెట్లను వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు. డిసెంబర్ నెల రెండో వారంలో పరీక్షలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఇతర వివరాలకు 0040-27097733, 8331040950 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

# ప్రభుత్వాసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం

మూడవపేజీ తరువాయి..

రోగి.. వైద్యం కోసం రెండు రోజుల పాటు పడిగాపులు కాస్తూ నిరీక్షించి నీరసించడంతో సిబ్బంది మృతి చెందాడనే అనుమానంతో మార్చురీలో భద్రపరిచిన అమానవీయ సంఘటన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా ఆసుపత్రిలో చోటుచేసుకుంది. చిన్న గూడూరు మండలం జయ్యారం గ్రామానికి చెందిన వి.రవి మూత్ర పిండాల వ్యాధితో ఇబ్బంది పడుతూ మూడు రోజుల క్రితం జిల్లా ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చాడు. రోగికి తోడుగా ఎవ్వరు ఉండక పోవడంతో పాటు ఆధార్ కార్డు లేకపోవడంతో ఆసుపత్రిలో చేర్చుకోవడానికి వైద్య సిబ్బంది నిరాకరించారు. దీంతో రోగి 2 రోజుల పాటు ఆస్పత్రి ఆవరణలో పడిగాపులు పడి.. నీరసించి ఆ చేతనంగా మారిపోయాడు. రోగి మృతి చెందాడనే అనుమానంతో వైద్య సిబ్బంది ఆసుపత్రిలోని మార్చురికి తరలించి భద్ర పరిచారు. మరుసటి రోజు మార్చురిని శుభ్ర పరచడానికి వచ్చిన స్వీపర్లు.... రోగి కదలికలను గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఆసుపత్రికి చేరుకుని రోగిని వైద్యం చేయిస్తున్నారు. ఆసుపత్రిలో ఇంత దారుణం జరిగినా ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. వైద్యం కోసం ఆస్పత్రికి వచ్చిన రోగి పట్ల ఆసుపత్రి సిబ్బంది వ్యవహరించిన తీరు.. మానవత్వం మంటగలిపారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## మొథా తుఫాన్‌తో దెబ్బతిన్న రోడ్లు

మూడవపేజీ తరువాయి..

అప్రమత్తంగా ఉందని వెల్లడించారు. తాజాగా తుఫాన్ ఎఫెక్ట్స్‌పై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి మాట్లాడారు. నిన్న అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టామన్నారు.. దెబ్బతిన్న, కోతకు గురైన రోడ్లు, బ్రిడ్జిలు, కాజ్‌వేల తాత్కాలిక పునరుద్ధరణకు సుమారు రూ. 7కోట్లు, శాశ్వత పునరుద్ధరణకు రూ. 225 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అధికారులు అంచనాలు రూపొందించినట్లు స్పష్టం చేశారు. తుఫాన్ వల్ల అకాల వర్షాలతో ఉమ్మడి నల్గొండ వ్యాప్తంగా రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. వరి, పత్తి



పంటలు పెద్ద ఎత్తున దెబ్బతిన్నాయని తెలిపారు. వరి ధాన్యం సుమారు 2లక్షల మెట్రిక్ టన్నులు ఐకేపీ సెంటర్లో ఉంది. మన ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం.. తడిసిన ధాన్యాన్ని కూడా కొని వెంటనే మిల్లులకు తరలించేలా ముఖ్యమంత్రి, సివిల్ సప్లై మినిస్టర్ చొరవ చూపాలి. సేకరించిన ధాన్యం వెంటనే మిల్లులకు తరలించేలా.. మిల్లర్లు వెంటనే ఆ ధాన్యాన్ని తీసుకునేలా చూడండి.. పత్తి తేమ శాతానికి సంబంధించి ఇప్పటికే సీసీఐ ఛైర్మన్ లలిత్ కుమార్ గుప్తాను ముంబై వెళ్లి మరి కలిసి రైతుల పక్షాన ప్రత్యేక విజ్ఞప్తి చేశాను.. తేమ శాతంలో సడలింపులు ఇచ్చి తెలంగాణ పత్తి రైతులను ఆదుకోవాలని కోరాను. అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన ఉమ్మడి నల్గొండ జిల్లా రైతాంగంపై ప్రత్యేక దృష్టి సారించి వారిని ఆదుకోవాలని ముఖ్యమంత్రి కి రిక్వెస్ట్ చేస్తున్నాం.' అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

# సూప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్

మూడవపేజీ తరువాయి..

సీనియర్ న్యాయమూర్తిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో తదుపరి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్‌ను నియమించాలంటూ కేంద్ర న్యాయశాఖకు జస్టిస్ బీఆర్ గవాయ్ బుధవారం సిఫార్సు చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ సిఫార్సు చేసిన కొన్ని గంటల్లోనే జస్టిస్ సూర్యకాంత్ నియామకానికి రాష్ట్రపతి ఆమోద ముద్ర వేశారు. ఈ విషయాన్ని కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ తన ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించారు. ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్‌కు కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ శుభాకాంక్షలు తెలియజేశారు. భారత రాజ్యాంగం ప్రసాదించిన అధికారాలను వినియోగించి.. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌ను రాష్ట్రపతి నియమించారని తెలిపారు.




2025, నవంబర్ 24వ తేదీన భారత ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపడతారని పేర్కొన్నారు. చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా బాధ్యతలు చేపట్టనున్న ఆయకు హృదయపూర్వక అభినందలు, శుభాకాంక్షలు తెలిపారు.

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 31 అక్టోబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 235 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , కార్తిక మాసము , దక్షణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:11 AM , సూర్యాస్తమయం : 05:54 PM. దిన ఆనందాది యోగము : ధాత్రి యోగము, ఫలితము: కార్యజయం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## టీజీ సెట్ - 2025 దరఖాస్తు గడువును పొడగింపు

హైదరాబాద్,అక్టోబర్ 30(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో అసిస్టెంట్ ప్రొఫెసర్, డిగ్రీ లెక్చరర్‌షిప్‌కు అర్హత సాధించేందుకు నిర్వహించే టీజీ సెట్ – 2025 దరఖాస్తు స్వీకరణ గడువును పొడగించినట్లు సెట్ మెంబర్ సెక్రెటరీ ప్రొఫెసర్ బి. శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి

మిగతా1 2లో..

## ప్రభుత్వాసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం

**ప్రాణముండగానే రోగిని మార్చూరికి తరలింపు**

మహబూబాబాద్,అక్టోబర్ 30(ప్రజాజ్యోతి): వైద్యం కోసం వచ్చిన రోగిని ఆధార్ కార్డు లేదనే నెపంతో ఆసుపత్రిలో చేర్చుకునేందుకు ఆసుపత్రి సిబ్బంది అంగీకరించలేదు. ఆసుపత్రి ఆవరణలో

మిగతా 2లో..

## సూప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్

### రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నోటిఫికేషన్ విడుదల



న్యూఢిల్లీ,అక్టోబర్ 30(ప్రజాజ్యోతి): సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం నోటిఫికేషన్ విడుదల చేశారు. నవంబర్ 24వ తేదీన జస్టిస్ సూర్యకాంత్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఇప్పటి వరకు ఈ పదవిలో ఉన్న బీఆర్ గవాయ్ నవంబర్ 23వ తేదీన రిటైర్ కానున్నారు. అయితే సుప్రీంకోర్టులో జస్టిస్ సూర్యకాంత్

మిగతా 2లో..

## జిన్‌పింగ్‌తో భేటీ అద్భుతం

**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్**

**దక్షిణ కొరియా వేదికగా చైనా, అమెరికా నేతల భేటీ**

**10శాతం టారిఫ్‌లను తగ్గిస్తున్నట్లు ప్రకటన**



న్యూఢిల్లీ,అక్టోబర్30(ప్రజాజ్యోతి): అమెరికా–చైనాల మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు కొనసాగుతోన్న వేళ ఇరు దేశాల అధినేతలు డొనాల్డ్ ట్రంప్, షీ జిన్‌పింగ్‌ల భేటీ యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది.

మిగతా 2లో..

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ధాన్యం సేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మొంథా తుపాను వల్ల ఉత్పన్నమైన పరిస్థితులను గమనంలోకి తీసుకుని ప్రతి కొనుగోలు కేంద్రానికి మండల స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించి బాధ్యతలు అప్పగించాలని ఆదేశించారు. ధాన్యం సేకరణకు ప్రత్యేకంగా చర్యలు చేపట్టాలని చెప్పారు. మొంథా తుపాను ప్రభావిత జిల్లాల్లో తీసుకున్న జాగ్రత్తలు, తీసుకోవలసిన చర్యలు, తక్షణం చేపట్టాల్సిన కార్యాచరణ, సహాయక చర్యలపై ముఖ్యమంత్రి మంత్రులు, జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశానిర్దేశం చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి , కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ , వాకిటి శ్రీహరి , సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి తుఫాన్ ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# రైతులకు వేదన మిగిల్చిన తుఫాన్

## అధికారులు క్షేత్రస్తాయిలో పర్యటించాలి

- నష్టాలను అంచనా వేసి వివరాలను తెలియచేయాలి
- విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలి
- వివరాలు ఎప్పటికప్పుడు మంత్రులకు చేరవేయాలి
- 80లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం
- కల్లాల్లో, ఐకేపీ కేంద్రాల్లో ధాన్యాన్ని గోదాములకు తరలించాలి
- అవసరమైతే ఫంక్షన్‌హాళ్లలో ధాన్యం నిల్వచేయండి
- తడిసిన ధాన్యం కూడా కొనుగోలు చేయండి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ ఆదేశాలు
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి
- నేడు వరంగల్, హుస్నాబాద్‌లలో సీఎం పర్యటన
- నష్టపోయిన రైతులను ఆదుకుంటాం
- పంట నష్టపోయిన ప్రాంతాల్లో మంత్రి పొన్నం పర్యటన



హైదరాబాద్,అక్టోబర్30(ప్రజాజ్యోతి): ఇది వరి కోతల కాలం..కానీ అనుకోని ఉపద్రవం రైతులకు ఆవేదన మిగులుస్తోందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అధికారుల అందరి సెలవులు రద్దు చేసి క్షేత్రస్థాయిలో పర్యటించేలా చూడాలని కలెక్టర్లకు ఆదేశించారు. ఈదురు గాలులతో విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు. మొంథా తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, అధికారులతో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ జిల్లాల్లో

మిగతా 2లో..

## వరంగల్ ముంపు ప్రాంతాల్లో పోలీస్ సేవలు

- హైదరాబాద్ నుంచి హైడ్రా టీమ్‌లను పంపించండి
- తక్షణ సహాయక చర్యలకు పడవలను పంపించాలి
- వరదల్లో చిక్కుకున్న వారికి డ్రోన్ల సాయంతో ఆహారం
- సీఎస్, డీజీపీకి ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,అక్టోబర్ 30(ప్రజాజ్యోతి): వరంగల్‌లో తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో పోలీసుల సేవలను వినియోగించుకోవాలని, అవసరమైతే హైదరాబాద్ నుంచి హైడ్రా టీమ్‌లను, అవసరమైన సామగ్రిని పంపించాలని సీఎస్, డీజీపీలను సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వరంగల్లో తక్షణ సహాయక చర్యలకు అవసరమైనన్ని పడవలను అక్కడికి పంపించాలని, వివిధ జిల్లాల్లో అందుబాటులో ఉన్న ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని తక్షణమే తరలించాలని సీఎస్, డీజీపీకి ఆదేశించారు. హైదరాబాద్ నుంచి హైడ్రా సిబ్బందిని, హైడ్రా వద్ద ఉన్న వరద సహాయక సామాగ్రిని కూడా అత్యవసరమైన చోట వినియోగించుకునే చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వరంగల్లో వరద ప్రాంతాల్లో చిక్కుకున్న వారిని వెంటనే సురక్షిత ప్రాంతానికి తరలించాలని, ఎక్కడైనా వరదలో ఇండ్ల కప్పులు, బంగ్లాలపై చిక్కుకున్న కుటుంబాలకు డ్రోన్ల ద్వారా తాగునీటితో పాటు, ఫుడ్ పాకెట్లు సరఫరా చేయాలని సూచించారు. వరంగల్లో వరద బాధితులకు అందించే సహాయక చర్యలను ముమ్మరం చేయాలని, 24 గంటలు పరిస్థితిని పర్యవేక్షించేందుకు వీలుగా కలెక్టరేట్లో టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. మొంథా తుపాను వరంగల్ జిల్లాను ముంచెత్తింది. భారీ వరదలకు

మిగతా 2లో..

# నేడు తెలంగాణ కేబినేట్ విస్తరణ

## అజారుద్దీన్ కోసం ప్రత్యేకం

## రాజ్‌భవన్ దర్బార్ హాలులో ఏర్పాట్లు

హైదరాబాద్దె, అక్టోబర్ 30(ప్రజాజ్యోతి): తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైంది. శుక్రవారం మధ్యాహ్నం 12:15 గంటలకు కొత్త మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. రాజ్‌భవన్‌లో కేబినెట్ మంత్రిగా కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ క్రికెటర్ అజారుద్దీన్ ఒక్కరే ప్రమాణ స్వీకారం చేస్తారు. ఈ క్రమంలో ప్రభుత్వం ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లను ముమ్మరం చేసింది. ప్రమాణస్వీకారోత్సవం జరిగే రాజ్‌భవన్ దర్బార్ హాల్‌ను ప్రోటోకాల్ అధికారులు పరిశీలించారు. మంత్రి ప్రమాణ స్వీకారానికి సీటింగ్ తదితర ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు. 22 నెలల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు 11 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఆ తరువాత మరో ముగ్గురికి మంత్రులుగా అవకాశం ఇవ్వడంతో కేబినెట్‌లో మంత్రుల సంఖ్య 15కు చేరింది. ఇక మిగిలిన మూడు మంత్రి పదువులపై

మిగతా 2లో..



## అజారుద్దీన్‌పై ఎందుకీ అక్కసు

- బీజేపీ తీరుపై మండిపడ్డ కాంగ్రెస్
- దేశానికి కీర్తి తెచ్చిన ఘనత అజ్జాదన్న భట్టి
- బీజేపీ విమర్శలను కొట్టిపారేసిన పిసిసి చీఫ్

హైదరాబాద్దె,అక్టోబర్ 30(ప్రజాజ్యోతి): మంత్రివర్గ విస్తరణకు అనుమతి ఇవ్వొద్దని విజ్ఞప్తి చేస్తూ తెలంగాణ భాజపా నేతలు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో)ను ఆశ్రయించడాన్ని కాంగ్రెస్ నేతలు ఖండించారు. ఇందులో అజారుద్దీన్‌కు కేబినెట్‌లో స్థానం కల్పించవద్దనే కుట్ర కనిపిస్తోందని ఉపముఖ్యమంత్రి

మిగతా 2లో..

## జూబ్లీహిల్స్ ఓటర్లను ప్రభావితం చేసే చర్య

**మంత్రివర్గ విస్తరణను వెంటనే ఆపాలి**

**అజారుద్దీన్‌కు పదవి కేవలం మైనార్టీలను దువ్వడమే**

**ఎన్నికల అధికారికి బీజేపీ నేతల ఫిర్యాదు**

హైదరాబాద్,అక్టోబర్30(ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ ఓటర్లను ప్రభావితం చేసేలా చేస్తున్న మంత్రివర్గ విస్తరణను ఆపాలని బిజెపి ఎన్నికల సంఘాన్ని కోరింది. ఇది కేవలం ఓ వర్గం వారిని మచ్చిక చేసుకునే చర్య తప్ప మరోటి కాదని పేర్కొంది. ఓ వర్గం ఓట్ల కోసమే ఇప్పుడు మంత్రివర్గ విస్తరణ చేపట్టారని విమర్శించారు.

మిగతా 2లో..

## మొథా తుఫాన్‌తో దెబ్బతిన్న రోడ్లు

**334 లోకేషన్స్‌లో 230 కిమీ ధ్వంసం**

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెల్లడి**

హైదరాబాద్,అక్టోబర్ 30(ప్రజాజ్యోతి): మొంథా తుఫాను ప్రభావంతోతో ఆర్ అండ్‌బీ రోడ్లు 334 లోకేషన్స్‌లో 230 కి.మీ దెబ్బతిన్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. రోడ్లు భవనాలు శాఖ పూర్తి

మిగతా 2లో..

## ఫీజు బకాయిలు అడిగితే విజిలెన్స్ దాడులా?

**రేవంత్ సర్కార్ తీరుపై మండిపడ్డ బండి**

హైదరాబాద్,అక్టోబర్ 30(ప్రజాజ్యోతి): ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు అడిగితే కాలేజీలపై విజిలెన్స్ దాడులు చేయించడం దుర్మార్గమని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఫీజు బకాయిల కోసం కాలేజీ యాజమాన్యాలు,

మిగతా 2లో..

## జూబ్లీహిల్స్‌లో గెలుపే లక్ష్యం

- మైనార్టీ ఓట్లకు గాలంవేసిన కాంగ్రెస్
- అజారుద్దీన్‌కు మంత్రి పదవిపై విమర్శలు
- బీజేపీ, బీఆర్ఎస్‌ల తీరుపై కాంగ్రెస్ ఆగ్రహం




హైదరాబాద్,అక్టోబర్ 30(ప్రజాజ్యోతి): నవంబర్ 11వ తేదీన జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి పోలింగ్ జరగనుంది. ఈ ఎన్నికల బరిలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అభ్యర్థులను రంగంలోకి దింపాయి. అయితే ఈ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించి.. తమ సత్తా చాటాలని అధికార కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. ఇక బీఆర్ఎస్ పార్టీ ఈ స్థానాన్ని మళ్లీ కైవసం చేసుకోవాలని కృత నిశ్చయంతో ఉంది. అందుకోసం ఈ అసెంబ్లీ స్థానం నుంచి గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా మాగంటి గోపినాథ్ గెలిచారు. అనారోగ్య కారణంగా ఆయన జూన్‌లో మరణించారు. ఈ నేపథ్యంలో ఆయన భార్య సునీతకు బీఆర్ఎస్ పార్టీ టికెట్ కేటాయించింది. అలాగే బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డిని బరిలో నిలిపింది. గత ఎన్నికల్లో ఆయన ఇదే స్థానం నుంచి గెలిచి మూడో స్థానంలో ఆయన నిలిచిన విషయం విదితమే. మరో వైపు ఈ నియోజకవర్గంలో అభ్యర్థి గెలుపుపై మైనార్టీల ఓట్లు అధిక ప్రభావం చూపిస్తుంది. కానీ రేవంత్ రెడ్డి కేబినెట్‌లో ముస్లిం మంత్రి ఒక్కరు కూడా లేరు. దీనిని ప్రతిపక్ష బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు

మిగతా 12లో..

## విజయవంతమైన ఉచిత కంటి చికిత్స శిబిరం



**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 30 ప్రజా జ్యోతి** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం పాత కలెక్టరేట్ భవనం 102 గది లో నిర్వహించిన కంటి చికిత్సశిబిరం విజయవంతమైనట్లు నాగర్ కర్నూల్ ఆప్తాలమిక్ అధికారి కొట్ర బాలాజీ ఒకప్రకటలో తెలిపారు. ఈ శిబిరంలో జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 58 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా,అందులో క్యాటరాక్ట్ పోరగాల 13 మందిని గుర్తించి ప్రత్యేక అంబులెన్స్ లో మహబూబ్ నాగర్ లోని లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రికి పంపినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది వై. శ్రీనివాసులు,సుకుమార్ రెడ్డి,నరసింహ, చెన్నకేశవులు,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రామాలయంలో దత్తాత్రేయ అభిషేక పూజలు



**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 30 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో గల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో కార్తీకమాసం సందర్భంగా కార్తీక గురువారం శ్రావణ నక్షత్రంలో పరమశివునికి అభిషేక పూజలు,దత్తాత్రేయ స్వామి అభిషేకాలు, అర్చనలు,కార్తీకదీపరాధన వైభవంగా భక్తులచే నిర్వహించినట్లు రామాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు. ఈ మాసంలో శ్రవణా నక్షత్రం రోజు పరమశివునికి ప్రత్యేక కోటి సోమవార అభిషేకాలు,పూజలు, సామూహిక కార్తీకదీపం,ఆకాశదీపోత్సవాన్ని వేదమంత్రోచ్చరణాలతో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో గోపాల కృష్ణ,రామాదేవి, శారద, శ్రీనివాసులు, కమలమ్మ, సుధాకర్ రెడ్డి, శ్రీలత, కరుణశ్రీ, స్వామి, పాండు, పుల్లయ్య, సుజాత, రాజు, యాదమ్మ, కిశోర్, చెన్నయ్య, రేణుక, విజయ్ కుమార్, భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓపెన్ హౌస్ కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన






**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 30 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఓల్డ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో గురువారం అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పోలీస్ శాఖకు సంబంధించిన వివిధ విభాగాలకు చెందిన సిబ్బందికి డ్యూటీలను ఎలా చేస్తారు అనే విషయంపై విద్యార్థులకు వివరించారు. విభాగాలు అనగా బాంబ్స్ డిటెక్షన్ విభాగం,షి టీమ్స్, డాగ్ స్కోర్డ్ విన్యాసాలు,హ్యూమన్ ట్రాఫికింగ్ సిస్టం సైబర్ క్రైమ్,100 డయల్,ఇతరత్రా వివాదాల గురించి విద్యార్థులకు వివరంగా వివరించినట్లుజిల్లా ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో డిఎస్పిశ్రీనివాస్,నార్కల్ సీఐ అశోక్ రెడ్డి,ఎస్బి సి.ఐ కనకయ్య,సిసిఎస్ సిఐ శంకర్,ఆర్.ఐ జగన్,ఎస్సై గోవర్ధన్,ఆర్ఎస్ఐలు గౌస్ పాషా,ప్రశాంత్, శివాజీలతోపాటు వివిధ విభాగాలకు చెందిన పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐతోలు శిరస్సవాడ మధ్య బ్రిడ్జి నిర్మించాలి

– డిహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్



**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 30 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ నుండి జడ్చర్ల వెళ్లే మార్గంలో ఉన్న పెద్ద గ్రామాలైన ఐతోల్,సిర్స.సవాడ మధ్యలో బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ప్రజలను ఆదుకోవాలని దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తాడూరు మండలం ఐతోల్ గ్రామాన్ని డిహెచ్పిఎస్ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కొమ్ము భరత్ మాట్లాడుతూ భారీ వర్షం వస్తే రాకపోకలు నిలిచి పోయి ప్రజలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు అలాగే ఎన్నో సంవత్సరాలుగా ఈ సమస్య పెండింగ్ లోనే ఉన్నది గత ప్రభుత్వంలో దృష్టికి తీసుకెళ్లిన బ్రిడ్జి నిర్మాణానికి నోచుకోలేదని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ప్రత్యేక చొరవతో సమస్యకు పరిష్కరించి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని,నాగర్ కర్నూలు మున్సిపల్ పరిధిలోని నాగనూల్ చెర్వు అలుగు బ్రిడ్జి నిర్మాణం తక్షణమే చేపట్టాలన్నారు. కార్యక్రమంలో దాంగట్ల వెంకటస్వామి, గొర్ల రవి, తిరుపతి, బాలస్వామి, అభినవ్ పాల్గొన్నారు.

## గంగారంలో క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరం

– ప్రజలు సహకరిస్తే క్షయ వ్యాధి నివారణ సులభం
– లట్టుపల్లివైద్యాధికారి డాక్టర్ ప్రసన్న



**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 30 ప్రజా జ్యోతి** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశానుసారం లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం గంగారం గ్రామంలో ఏర్పాటు చేసిన క్షయ వ్యాధి నిర్ధారణ ప్రత్యేక శిబిరాన్ని వైద్యాధికారి డాక్టర్ టి. ప్రసన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్. ప్రసన్న మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, బరువు తగ్గడం,ఆకలి మందగించడం పలు వ్యాధి లక్షణాలతో ఉన్నవారిని ప్రత్యేకంగా తెమడ పరీక్షలు,ఎక్స్-రే పరీక్షలు నిర్వహించి క్షయ వ్యాధి నిర్ధారణ చేయడం సులభమని అన్నారు. భారతీయ స్టేట్ బ్యాంక్ నిధులతో భవిష్య భారత్ ఆధ్వర్యంలో టీవీ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి 116 మందికి సాధారణ పరీక్షలతో పాటు ప్రత్యేక పరీక్షలు నిర్వహించగా అనుమానిత 32 మంది తేమడ పరీక్షలకు పంపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తేజస్విని, డాక్టర్ పవన్ కుమార్,ఆరోగ్య కార్యకర్తలు జి.నగేష్, జకియా బేగం, వైద్యసిబ్బంది సాజిద్ అలీ, ఆమన్, చందు, ఖలీల్, ఆశా కార్యకర్తలు, వివిధ గిరిజన తండాల రోగులు పాల్గొన్నారు.

## దామరగిద్ద పోలీస్ స్టేషన్ తనిఖీ

– డీఎస్పీ నల్లపు లింగయ్య




**దామరగిద్ద అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి):** వార్షిక తనిఖీల్లో భాగంగా డీఎస్పీ నల్లపు లింగయ్య గురువారం దామరగిద్ద పోలీస్ స్టేషన్ ను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ స్టేషన్ నిర్వహణ రికార్డుల నిర్వహణ విధానాలు పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిపై సమీక్ష చేపట్టారు. దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిసరాల పరిశుభ్రత సిబ్బంది అందుబాటులో ఉన్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మండల పరిధిలో నేరాల నియంత్రణపై పటిష్ట చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదులు పౌరుల పట్ల మర్యాదగా స్నేహపూర్వకంగా వ్యవహరించాలి అని తెలిపారు. ఫిర్యాదులు పెండింగ్ లో ఉండకుండా త్వరగా పరిష్కారం చూపాలని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్టిలో ఉంచుకొని ముందస్తు ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పాత నేరస్తులు రౌడీషీటర్స్ సస్పెక్ట్స్ పర్సన్స్ పై నిఘా ఉంచాలని వాళ్ల వివరాలు సేకరించి నిరంతరం తనిఖీ చేస్తూ ఉండాలని తెలిపారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమ కేటాయించిన గ్రామాల్లో విధిగా పర్యటించాలని ప్రజలతో మమేకమవుతూ ప్రజా సమస్యలు తెలుసుకోవాలని సూచించారు. పోలీస్ సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకుని ఎస్పీ దృష్టిలో ఉంచి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని డీఎస్పీ తెలిపారు. పోలీస్ సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని సాంకేతిక వ్యవస్థపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. విధుల్లో సమర్థతతో నేరాల నియంత్రణకు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా మహిళలు పిల్లలకు సంబంధించిన కేసుల్లో త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి అని డీఎస్పీ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సీఐ శివశంకర్ ఎస్సై రాజు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ ప్రభావంతో నీట మునిగిన పంటలు



**వెల్దండ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 30:** మొంథా తుఫాన్ ప్రభావంతో వెల్దండ మండల వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలు రైతుల కష్టార్జిత పంటలను నాశనం చేశాయి. పలుచోట్ల వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహించడంతో పొలాలు నీటమునిగాయి. ముఖ్యంగా వరి, మొక్కజొన్న, పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. మండలంలోని వేరు వేరు గ్రామాల్లో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ విభాగం అంచనాల ప్రకారం వందల ఎకరాల్లో పంటలు నీట మునిగినట్టు తెలిపారు. పెద్దాపూర్ ,వెల్దండ, గుండాల గ్రామాల పరిసర ప్రాంతాల్లో వరిపొలాలు ఇంకా నీటిలోనే ఉన్నాయి. వరి మొక్కలు వాలిపోవడం, పత్తి గింజలు కుళ్లిపోవడం, మొక్కజొన్న పొలాల్లో మొక్కలు నేలమట్టమవడం వంటివి చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో వ్యవసాయ విస్తరణ అధికారి గణేష్ మాట్లాడుతూ, ప్రస్తుతం క్షేత్రస్థాయిలో పంటనష్టాన్ని అంచనా వేస్తాం. రైతుల నష్ట నివారణకు నివేదికలు సిద్ధం చేసి పై అధికారులకు పంపుతాం. ప్రభుత్వం నుండి వీలైనంత త్వరగా సాయం అందేలా చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. స్థానిక రైతులు ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

## మొంథా తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలి

– ప్రాణ, పశు, ఆస్తి నష్టం వంటివి జరగకుండా చూడాలని
జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**మహబూబ్ నగర్ అక్టోబర్ 30 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** మొంథా తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రాణ, పశు, ఆస్తి నష్టం వంటివి జరగకుండా చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రంలోని మంత్రులు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, జిల్లా అధికారులతో తుఫాను ప్రభావం పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ముఖ్య మంత్రి మాట్లాడుతూ 16 జిల్లాలపై తుఫాను ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది, దీనిపై ముందస్తు చర్యలు తీసుకున్నా ఇది వరి కోతల కాలం అయినందున అనుకోని ఉపద్రవం రైతులకు ఆవేదన మిగులుస్తోంది, అధికారులు అప్రమత్తంగా ఉండాలి. అందరి సెలవులు రద్దు చేసి క్షేత్రస్థాయిలో పర్యటించేలా చూడాలని కలెక్టర్లకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఈదురు గాలులతో విద్యుత్ అంతరాయం కలగుండా విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండాలని, రోడ్లపై బ్రిడ్జిలు, లో లెవల్ కాజ్ వే ల వద్ద, దెబ్బతిన్న రోడ్ల వద్ద ట్రాఫిక్ ను డైవర్ట్ చేయాలి. ప్రజలు అవసరమైతే తప్ప రోడ్లపైకి రాకుండా అవగాహన కల్పించాలి. అవసరమైనచోట అత్యవసర వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలి అని 24 గంటలు ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించాలి. అధికారులతో సమన్వయం చేసుకుని ఉమ్మడి జిల్లాల మంత్రులు కలెక్టర్లను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి. జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు సమాచారాన్ని సంబంధింత జిల్లా ఇంచార్జ్ మంత్రికి తెలపాలి. వాగులు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో స్థానిక ప్రజలను అప్రమత్తం చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలి. ప్రాజెక్టుల ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. ముందు జాగ్రత్త చర్యగా అన్ని ప్రాజెక్టుల ఇంజనీరింగ్ అధికారులు ప్రాజెక్టుల వద్ద అందుబాటులో ఉంటూ ప్రాజెక్టుల్లో కొద్ది మొత్తంలో ఖాళీగా ఉంచుకోవాలి. పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలి. ప్రాణనష్టం, పశు నష్టం, పంట నష్టం జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. ఏ ఒక్కరి ప్రాణాలకు నష్టం జరగడానికి వీల్లేదు. తుఫాను ప్రభావిత జిల్లా ఇంచార్జ్ మంత్రులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలి. క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలి. వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి .ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఇన్చార్జిలను నియమించాలి. ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలి. వర్షాల దృష్ట్యా పంచాయతీరాజ్, మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖలు అప్రమత్తంగా ఉండాలి అన్నారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రెవెన్యూ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, తదితరులు మాట్లాడారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తో పాటు జిల్లా ఎస్.పి.డి జానకి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## రిటైర్డ్ ఉపాధ్యాయులు సయ్యద్ రఫియుద్దీన్ మృతి



**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 30 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు,పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం నాయకులు సయ్యద్ రఫీయుద్దీన్ గురువారం మధ్యాహ్నం హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో గుండె సంబంధిత ఆపరేషన్ తర్వాత చికిత్స పొందుతూ మృతి చెందారు. సయ్యద్ రఫీయుద్దీన్ ఉపాధ్యాయ సంఘంలో చురుకుగా పాల్గొనేవారు. ప్రస్తుతం నాగర్ కర్నూల్ పట్టణంలోని మదర్సా ఇస్లామియా ఫజల్ ఉల్ ఉలూం ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. నాగర్ కర్నూల్ వక్ఫ్ బోర్డు కార్యదర్శిగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన మృతి పట్ల పట్టణ ప్రముఖులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,విద్యా అభిమానులు,విద్యార్థులు ఆయన కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

## బీచుపల్లి కృష్ణా నదిలో యువకుడు గల్లంతు





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 30:** వనపర్తి మండలం కాసిం నగర్ గ్రామానికి చెందిన ఎద్దుల వెంకటేష్ అతని వయస్సు 35 సం " అయితే ఆ వ్యక్తి తన గ్రామము నుండి జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం బీచుపల్లి కృష్ణా నది దగ్గర గురువారం రోజు మధ్యాహ్నం 01:30 గంటల సమయంలో తన బైక్ పై బీచుపల్లి కృష్ణ నది బ్రిడ్జి దగ్గరకు వచ్చి తాను చనిపోతున్న అని తన మొబైల్ నుండి సెల్ఫ్ వీడియో తీసి వారి బంధువులకు చెప్పగ వారు వనపర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వనపర్తి పోలీస్ స్టేషన్ వారు సమాచారం మేరకు ఇటిక్యాల పోలీస్ మరియు ఎస్ డి ఆర్ ఎఫ్ వారికి సమాచారం ఇవ్వగా కృష్ణ నదిలో గాలింపు చర్యలు చేపట్టారు అని ఇటిక్యాల ఎస్ఐ కే.రవి తెలిపారు.

## ధాన్యం కొనుగోళ్లపై ఫిర్యాదుల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు



**మహబూబ్ నగర్ అక్టోబర్ 30 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** వానాకాలం సీజన్ 2025- 26 సంవత్సరానికి గాను ధాన్యం కొనుగోళ్లపై రైతుల పిర్యాదులు స్వీకరించాటానికి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు, ఏదైనా సమస్యల ఫిర్యాదుల కోసం ఫోన్ నెంబర్ కు 7995050811 తెలియచేయవచ్చని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి గురు వారం ఒక ప్రకటన లో తెలిపారు. ధాన్యం విక్రయించే రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాల ప్రకారం ధాన్యం శుభ్రం చేసి, తేమ శాతం 17% లోపు ఉన్నపుడు కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని కలెక్టర్ రైతులకు సూచించారు.

## విజన్ ఉన్న నాయకుడు పూర్ణ చారి

### ప్రజల మనసులు గెలుచుకున్న సేవా దృక్పథం

**పరకాల, అక్టోబర్ 30, (ప్రజా జ్యోతి):**
ప్రతి సంవత్సరం చిదురుమదురు వర్షాలకే నీట మునిగిపోయే స్థితి నుండి బయటపడిన 9వ వార్డు ప్రజలు, తమ మాజీ కౌన్సిలర్ పూర్ణ చారి పట్ల



కృతజ్ఞతాభావం వ్యక్తం చేశారు. చిన్న వర్షానికి కూడా నీరు ఇళ్లలోకి చేరి నిత్యజీవితంలో ఇబ్బందులు పడిన కాలనీలో, పూర్ణ చారి నాయకత్వం వహించిన కాలంలో మాత్రం సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యాయి. ప్రజల సమస్యలను తనవిగా భావించి, డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా మెరుగుపరిచిన పూర్ణ చారి, అప్పటి ఎమ్మెల్యేతో పాటు ప్రస్తుత ఎమ్మెల్యేకు పలుమార్లు విన్నవించి, కాలనీ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించారు. వార్డులో నివసించే ప్రజలు ఆయనను ముందు చూపు ఉన్న విజనరీ నాయకుడు గా అభివర్ణిస్తూ, ఆయన చూపించిన దారిలో మా కాలనీ అభివృద్ధి చెందింది. నేడు వర్షం పడ్డా ఒక చుక్క నీరు కూడా నిలవడం లేదు" అని ఆనందంగా తెలిపారు.ప్రజల అభిప్రాయాలు పూర్ణ చారి సేవా మనసును ప్రతిబింబిస్తున్నాయి. ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్న అలాంటి నాయకుడు మాకు దొరకడం మా అదృష్టమని వార్డు ప్రజలు గర్వంగా పేర్కొన్నారు.

## పట్టణ ప్రజలకు అండగా ఎమ్మెల్యే రేవూరి

**పరకాల, అక్టోబర్ 30, (ప్రజా జ్యోతి):**
మొంథా తుఫాను ప్రభావం వలన తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు



మన పరకాల పట్టణంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ సభ్యులతో కలిసి లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ సి సెల్ ఉప అధ్యక్షుడు డా.మడికొండ శ్రీను, చందుపట్ల రాఘవరెడ్డి, పసుల రమేష్, దార్న వేణుగోపాల్,మెరుగు శ్రీశేలం తదితరులు పాల్గొన్నారు.

## పలు కాలనీలో పర్యవేక్షించిన బొచ్చు కోమల జెమిని

**పరకాల, అక్టోబర్ 30, (ప్రజా జ్యోతి):**
పరకాల పట్టణంలోని పలు ప్రాంతాలలో బుధవారం నుండి మొ%శీ%థా తుఫాన్ ప్రభావం వలన తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో



రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ,జిల్లా యూత్ కాంగ్రెస్ మరియు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డిల ఆదేశానుసారం పరకాల పట్టణంలోని పలు కాలనీలలో లోతట్టు ప్రాంతాలను పర్యవేక్షించి కాలనీవాసుల సమస్యలు తెలుసుకొని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరిన యూత్ కాంగ్రెస్ వరంగల్ అర్బన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బొచ్చు కోమల-జెమిని, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద శ్యామ్,యూత్ కాంగ్రెస్ నాయకులు బొచ్చు సాంబయ్య, బొచ్చు కిరణ్, ఒంటేరు రాజు, ఒంటేరు అజయ్, ఒంటేరు రాహుల్, సంగి జస్వంత్, చెరుపల్లి సదయ్య, సరోజన, ఈశ్వర తదితరులు పాల్గొన్నారు.

### లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన ఎంపీడీవో శంకర్ నాయక్

**పర్వతగిరి, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి):**
పర్వతగిరి మండలంలో కురిసిన భారీ వర్షం కారణం గా వర్ష ప్రభావిత ప్రాంతం లను ఎంపిడిఓ మాలోతు శంకర్ నాయక్ సందర్శించారు. ఈ





సందర్భంగా స్థానిక పంచాయతి సిబ్బంది కి తగిన జాగ్రత్తలు జరిగిన నష్టానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సూచించారు. పర్వతగిరి, కల్లెడ, బూర్గుమాళ్ళ గ్రామాలలో చెరువులు, లోతట్టు ప్రాంతాలు కల్లెడ గ్రామంలో ఎస్ సి కాలనీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి రఘు, మాధవుడు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముంపు శాశ్వత పరిష్కారంకై వెయ్యి కోట్లు కేటాయించాలి

### సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

### ముంపు ప్రాంతాల్లో పర్యటించిన సీపీఐ బృందం

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 30, (ప్రజా జ్యోతి) :** వరంగల్ నగరంలోని ముంపు ప్రాంతాల్లో శాశ్వత చర్యలు



చేపట్టాలని అందుకు ప్రభుత్వం వెయ్యి కోట్లు కేటాయించాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మొంథా తుపాన్ ప్రభావంతో నీట మునిగిన నగరంలోని పలు ప్రాంతాలను సీపీఐ బృందం గురువారం సందర్శించింది. నగరంలోని హనుమకొండ బస్టాండ్, ములుగు రోడ్, హనుమాన్ నగర్, పలువేల్పుల, గోపాల్ పూర్, సమ్మయ్య నగర్, వరంగల్ లోని హంటర్ రోడ్ తదితర ప్రాంతాలను సీపీఐ నాయకులు సందర్శించి స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ముంపు ప్రాంతాలను పరిశీలించిన అనంతరం సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతీ ఏటా వర్షాకాలంలో భారీ వర్షాలకు వరంగల్ నగరం అతలాకుతలం అవుతున్న దని, లోతట్టు ప్రాంత కాలనీలతో సహా రోడ్లు అన్నీ నీట మునుగుతున్నాయని అన్నారు. ఈ సారి మొంథా తుపాన్ ప్రభావం కారణంగా అత్యంత భారీ వర్షాలు కురియడంతో వరంగల్, హనుమకొండ, కాజీపేట ట్రైసిటీస్ పూర్తిగా నీట మునిగి ప్రజలు ఇండ్లలో నుండి బయటికి రాలేని పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. గతంలో వరంగల్ ను రెండవ రాజధానిగా చేస్తామని ప్రగల్భాలు పలికిన పాలకులు నగరాన్ని పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేశారని అన్నారు. ప్రతీ ఏటా కాలనీలు నీట మునుగుతున్నా గత ప్రభుత్వాలు శాశ్వత పరిష్కారం కోసం నిధులను కేటాయించలేదని, దాంతో అదే పరిస్థితి ప్రతి ఏటా పునరావృతం అవుతున్నదని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అయినా ముంపు ప్రాంతాల శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని, అందుకు రూ. 1000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ సిటి, హెరిటేజ్ సిటీగా ప్రకటించిన కేంద్రం ప్రకటనలకే పరిమితం అయింది తప్ప



నిధుల కేటాయింపులో సవతి తల్లి ప్రేమను కనబరుస్తూ వస్తున్నదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యదర్శి సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు అశోక్ స్టాలిన్,మునిగాల బిక్షపతి, ఏదునూరి వెంకట్రాజం, బాషబోయిన సంతోష్, బత్తిని సదానందం, గుంటి రాజేందర్, అలువాల రాజు, జూకంటి పద్మ, పొనుగోటి రాములు, గోపాల్ చారి, పూజారి అమృతయ్య, రమ తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రభావ ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్ స్నేహ శబరీష్

### తక్షణ సహాయక చర్యలకు అధికారులను ఆదేశించిన కలెక్టర్

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 30, (ప్రజా జ్యోతి):**



భారీ వర్షం కారణంగా వరద ఉధృతి పెరగడంతో నగరంలోని పలు కాలనీలు జలమయం కాగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వరద ప్రభావిత ప్రాంతాలలో సహాయక చర్యలను గురించి విధుల్లో ఉన్న అధికారులతో ఆయా కాలనీల పరిస్థితులను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వరద తీవ్రత అధికంగా ఉన్న కాలనీల్లో తాజా స్థితిగతులను అడిగి తెలుసుకుని రెవెన్యూ, పోలీస్, ఎస్డిఆర్ఎఫ్, ఎన్డిఆర్ఎఫ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ డిఆర్ఎఫ్ బృందాలు అందిస్తున్న సహాయక చర్యలను పరిశీలించారు. గోపాలపూర్ ఊర చెరువు తో పాటు ప్రగతి నగర్, వివేక్ నగర్, అమరావతి నగర్, 100 ఫీట్ల రోడ్డు, సమ్మయ్య నగర్ ప్రాంతాలను కలెక్టర్ సందర్శించి అక్కడి పరిస్థితిని పరిశీలించారు. ఆయా ప్రాంతాలలోని కాలనీలు వరద నీటిలో చిక్కుకోగా కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించి తక్షణ సహాయక చర్యలకు ఆదేశించారు. అక్కడ నుండి హంటర్ రోడ్డులోని మెడికవర్ హాస్పిటల్ ప్రాంతంలో నివసిస్తున్న ఒక కుటుంబం వరదలో తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమాచారం రావడంతో కలెక్టర్ క్షేత్రస్థాయిలో ఆ ప్రదేశానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని సహాయక చర్యల్లో పాల్గొంటున్న డీఆర్ఎఫ్ సిబ్బంది సహాయంతో బోటులో బయటకు తీసుకువచ్చి పునరావాస కేంద్రానికి ఆ కుటుంబాన్ని తరలించారు. సీఎస్ఆర్ గార్డెన్ సమీపంలో వరద ముంపు తీవ్రంగా ఉండడంతో అక్కడ ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల డిగ్రీ కళాశాలకు చెందిన 470 మంది విద్యార్థినులను సురక్షితంగా బయటకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించగా డిఆర్ఎఫ్ సిబ్బంది లైఫ్ బోట్ల ద్వారా హాస్టల్ నుండి బయటకు తీసుకువచ్చి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సుల ద్వారా హసన్పర్తి లోని డిగ్రీ కళాశాలకు, సుబ్బయ్య పల్లిలోని కళాశాలకు, మడికొండలోని బాలికల కళాశాలకు తరలించారు. విద్యార్థినులను అధికారులు, సహాయక బృందాలు సురక్షితంగా తరలిస్తుండగా కలెక్టర్ అక్కడే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షించారు. హనుమకొండలోని అలంకార్ జంక్షన్ తో పాటు కాపు వాడలో వరద ముంపు గురైన కాలనీలను కలెక్టర్ పరిశీలించారు. ఈ



సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా వరద ముంపు గురైన కాలనీలో ప్రజలు ఇబ్బందులు పడకుండా తక్షణ సహాయక చర్యలను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. వరద నీటి వల్ల ముంపునకు గురైన ప్రాంతాల నుంచి ప్రజలను సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు వరద ప్రభావ పరిస్థితులపై పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ, కాజీపేట తహసీల్దార్లు రవీందర్ రెడ్డి, భావు సింగ్, సూపరింటెండెంట్ జగత్ సింగ్, కిరణ్ కుమార్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సీఎంహెచ్వో డాక్టర్ రాజారెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ శ్యాం కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అకాల వర్ష బీభత్సం: పలు గ్రామాలకు తెగిన విద్యుత్ సరఫరా

### ఉన్నతాధికారుల పర్యవేక్షణలో సిబ్బంది అవిశ్రాంత శ్రమతో పునరుద్ధరణ

**నెక్కొండ అక్టోబరు 30(ప్రజా జ్యోతి)** అకాల వర్షం మరియు భీకరమైన ఈదురు గాలుల కారణంగా జిల్లాలోని



పలు గ్రామాలకు విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఆకస్మికంగా ఉప్పొంగిన వాగులు, వేగంగా వీచిన గాలులకు విద్యుత్ స్తంభాలపై పడిన వృక్షాలు, పిడుగుపాటు వంటి కారణాల వల్ల విద్యుత్ సరఫరా వ్యవస్థకు భారీ స్థాయిలో నష్టం వాటిల్లింది. ముఖ్యంగా, ఏత్తిపాక సబ్‌స్టేషన్‌కు సమీపంలో ఉన్న గుట్టపై పిడుగు పడటం వలన, సబ్‌స్టేషన్‌కు విద్యుత్తును అందించే ప్రధాన 33 కేవీ లైన్‌లోని ఇన్సులేటర్లు మరియు ఇతర ముఖ్య పరికరాలు దెబ్బతిన్నాయి. ఈ తీవ్ర నష్టం ఫలితంగా ఆయా ప్రాంతాలలో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. పరిస్థితిని సమీక్షించడానికి, పునరుద్ధరణ పనులను పర్యవేక్షించడానికి డైరెక్టర్ ఆపరేషన్స్ మధుసూదన్ స్వయంగా నెక్కొండ 132 కేవీ సబ్‌స్టేషన్‌కు చేరుకున్నారు. ఆయన నష్టం జరిగిన ప్రాంతాలను పరిశీలించి, పనులను వేగవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు, నరసంపేట డీఈ పి. తిరుపతి, ఏడీఈ వి. శ్రీధర్, ఏఈ జె. చిరంజీవి నేతృత్వంలో సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలుపెట్టారు. పునరుద్ధరణ పనులు చేపట్టే సమయంలో సిబ్బంది అనేక కఠిన సవాళ్లను ఎదుర్కోవలసి వచ్చింది. తీవ్రమైన గాలి, వర్షం కారణంగా స్తంభాలు ఎక్కడం, లైన్లు సరిచేయడం కష్టమైంది.
వాగులు పొంగి ఉధృతంగా ప్రవహించడంతో వాటిని దాటి లైన్లను సరిచేయడం, విరిగిన స్తంభాలను తొలగించి, నేలకొరిగిన భారీ వృక్షాలను కత్తిరించి సరఫరాను పునరుద్ధరించడం వంటి క్లిష్టమైన పనులను సిబ్బంది రాత్రంతా నిర్వహించారు. సిబ్బంది అవిశ్రాంత శ్రమ కారణంగా తెల్లవారేసరికి అన్ని గ్రామాలలోనూ విద్యుత్ సమస్యలు పరిష్కారమయ్యాయి. అంధకారంలో ఉన్న గ్రామాల్లో తిరిగి వెలుగులు నిండాయి. విద్యుత్ సరఫరాలో ఇంకా ఏమైనా లోపాలు లేదా సమస్యలు ఉంటే, వాటిని వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని లేదా టోల్‌ఫ్రీ సంఖ్య 1912కు కాల్ చేయాలని అధికారులు గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి

**పరకాల, అక్టోబర్ 30, (ప్రజా జ్యోతి):**
గురువారం నడికూడ మండలం ముస్తాలపల్లి గ్రామం దర్గా వద్ద మరియు దామెర మండలం పసరగొండ క్రాస్ వద్ద మరియు ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామంలో మొంథా తుఫాన్





కారణంగా దెబ్బతిన్న వరి మరియు పత్తి పంటలను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంట నష్టానికి గల కారణాలను రైతుల నుండి అడిగి తెలుసుకున్నారు. నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని, సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టితో ప్రతి రైతు యొక్క నష్టపోయిన పంట నష్టంను అంచనా వేయాలని ఆదేశించారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఆరుగాలం కష్టించి రైతు సాగు చేసి, పండించిన పంట చేతికి వచ్చే దశలో రైతులు నష్టపోయి మొంథా తుఫాన్ ప్రభావంతో బాధ పడుతున్నారని, నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు.

## భారీ వర్షాలతో పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**రాయపర్తి అక్టోబర్ 30 ప్రజా జ్యోతి**
మోంత తుఫాన్ ప్రభావం వల్ల భారీ వర్షాలతో వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలో బుధవారం కురిసిన భారీ వర్షాలకు వరి,



పత్తి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందనీ చేతికొచ్చిన వరి పంట భారీ వర్షంతో నీటిపాలైంది. రాయపర్తి మండలంలో జయరామ్ తండాలో సుమారు 100 ఎకరాల వరి పంట భారీ వర్షంతో ఈదురు గాలులతో నేల కూలడం జరిగింది తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన పంటలను అంచనా వేసి ఎకరాకు 40 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని ఎం సి పి ఐ (యు) యూత్ అరుణ్ నాయక్ డిమాండ్ చేశారు. ఆరుగాలం కష్టము చేసి పండించిన పంట చేతికొచ్చే సమయంలో ఇలాంటి భారీ వర్షాలతో రైతు నష్టపోతున్నాడని వీటిని ప్రభుత్వం గుర్తించి నష్టపోయిన రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతే రాజు అని చెప్పే ప్రభుత్వాలు రైతుకు నష్టం వాటిల్లినప్పుడు ఆదుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అదేవిధంగా కొనుగోలు సెంటర్లలో సరైన సౌకర్యాలు లేక వడ్లు వర్షాలకు కొట్టుకుపోతున్నాయని అన్నారు. రైతులకు కొనుగోలు సెంటర్లలో వడ్లను కప్పడానికి తాటిపత్రిలు ఏర్పాటు చేయాలని ,తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు గూగులోతు వీరన్న, గుగులతు లక్ పతి, నరసింహ, గూగులోత్ దేవుల, శీను, బానోతుబ్బిచ్చ, గూగులోతు దేవ్ సింగ్, భీమా, బాలు, అమర్ సింగ్, భూక్య బాలరాజు, రమేష్ తదితర రైతులు పాల్గొన్నారు.

## తుఫాన్ తో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### బిజెపి మండల అధ్యక్షుడు ధీరావత్ మేష్యా

**దామరచర్ల, అక్టోబర్ 30,( ప్రజాజ్యోతి ):**



మొంధా తుఫాన్ తో పంట నష్టపోయిన రైతులకు ఫసల్ బీమా అమలు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ధీరావత్ మేష్యా నాయక్. శుక్రవారం స్థానికంగా మాట్లాడుతూ అనేక రకాల పంట సాగు చేస్తున్న రైతులు ఆకస్మిక తుఫాన్ తో పంటలు నీటి పాలయ్యాయన్నారు. ప్రభుత్వం వెంటనే రైతులనుఆదుకునేందుకు చర్యలు చేపట్టాలన్నారు. చేతికొచ్చిన పంటలు తుఫాను ప్రభావంతో నేలకొరిగడం తో కౌలు రైతులు ఆర్థికంగా దెబ్బతిన్నారన్నారు. కావున కౌలు రైతులను ప్రభుత్వం పంట నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పసల్ భీమా పథకాన్ని అమలు చేయాలని, తడిసిన ధాన్యాన్ని ఐకేపీ సెంటర్లలో కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. పంట నష్టపోయిన రైతుకు ఎకరానికి 40 వేలు ఆర్థికంగా నష్టపరిహారం ఇవ్వాలని కోరారు.

## చిన్నారి ప్రణీత్ పుట్టినరోజు సందర్బంగా ఏరియా ఆసుపత్రి లో అల్పాహార వితరణ

**మిర్యాలగూడ, అక్టోబర్ 30,(ప్రజాజ్యోతి):**
మిర్యాలగూడ పట్టణం ఆల్ లయన్స్ క్లబ్ ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అల్పాహార వితరణ గురువారానికి 97వ రోజుకు చేరుకుంది. వనిత డైమండ్ క్లబ్ నుండి చిన్నారి నాగులవంచ ప్రణీత్ రావు పుట్టినరోజు






సందర్భంగా వారి తల్లి తండ్రులు సూర్యకుమారి,బాబురావులు దాతృత్వం తో ఏరియా ఆసుపత్రిలో 150 మంది కి అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా చిన్నారిని పలువురు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బి. యం. నాయుడు, కార్యదర్శికూటాలరాంబాబు,యనగండ్ల లింగయ్య, భాస్కర క్లబ్ సీనియర్ లయన్ లీడర్స్ ఏచూరి మురహరిబిభాగ్యలక్ష్మి దంపతులు,తరుణ క్లబ్ అధ్యక్షుడు క్యామా వెంకటేశం,దివ్యంగా క్లబ్ జనరల్ సెక్రటరీ ముత్యాల లక్ష్మీ నారాయణ,వనిత డైమండ్ అధ్యక్షులు పసునూరి స్వప్నబిమధు దంపతులు,కార్యదర్శి నక్క మంగతాయి,కోరే రమేష్,గట్టువెంకటేశ్వర్లు, తదితర లయన్ సభ్యులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### -మాజీఎంపిటిసి బెజ్జం సాయి

**మిర్యాలగూడ,అక్టోబర్ 30,( ప్రజాజ్యోతి ):**
మొంథ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బెజం సాయి కోరారు.



గురువారం దామరచర్ల మండలం దిలావర్పూర్ లో క్లస్టర్ ఏఈఓ సైదులు నాయక్ తో కలిసి దెబ్బతిన్న వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు. తుఫాన్ దాటికి చేతికి వచ్చిన పంట పొలాలు నేలకొరిగిపోయాయని సుమారు 100 ఎకరాలలో పంట నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు జరిగిన నష్టాన్ని ప్రభుత్వానికి నివేదిక అందించి పరిహారం వచ్చేలా కృషి చేయాలని కోరారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**తుర్కపల్లి మండలం, అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి ):**
తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి చెందిన కొండాపురం యాదగిరి మరణించడంతో ఆయన కుటుంబానికి మాజీ సర్పంచ్ పోగుల ఆంజనేయులు 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ పలుగుల భూపాల్ ,మాజీ పాల సంఘం చైర్మన్ కొండ మల్లేశం, మాజీ వార్డు సభ్యుడు బొల్లారం రవి, కొండాపురం నరసింహులు, కొండాపురం మల్లేష్, మృతుని కుమారులు సత్యనారాయణ, విజయ్, శేఖర్ పాల్గొన్నారు



## తుఫాన్ చేసిన గాయాన్ని సవరించేందుకు సమన్వయంతో కృషి చేద్దాం: ఎమ్మెల్యే బిఎల్ఆర్

### పలు శాఖల అధికారులు, మిల్లర్స్ తో అత్యవసర సమావేశం ఏర్పాటు

**మిర్యాలగూడ, అక్టోబర్ 30,( ప్రజాజ్యోతి ):**
ఆకస్మిక తుఫాన్ చేసిన గాయాల్ని సవరించేందుకు అందరూ సమన్వ యంతో పనిచేసేందుకు అధికారులు కృషి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ అర్ ) కోరారు. గురువారం పట్టణంలోని తన క్యాంపు కార్యాల యంలో అన్ని శాఖల అధికారులు, రైస్ మిల్లర్స్ ప్రతినిధులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారుల తో మాట్లాడుతూ మొంధా తుఫాన్ దాటికి దెబ్బతిన్న రోడ్లను ఆర్ అండ్ బి శాఖ అధికారులు గుర్తించి, తక్షణమే మరమ్మత్తులు చేయాలన్నారు. ముఖ్యంగా పంట చేతికి అంది వచ్చేవేళ తుఫాను ఆయకట్టు రైతాంగాన్ని ను తీవ్ర నిరాశకు, ఇబ్బందులకు గురిచేసిందని దీంతో రైతులు తీవ్రంగా



నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుకు అండగా అధికారులంతా నిలవాలని కోరారు. పంట నష్టం అంచనావేసేందుకు వ్యవసాయ,రెవిన్యూ అధికారులు సంయుక్తంగా ప్రతీ గ్రామానికి వెళ్లాలన్నారు. పంటపొలాలను పరీక్షించి సర్వేనిర్వహించి, నష్టం అంచనా వేసి,నివేదికలు అందజేయాలన్నారు. విద్యుత్ సమస్యలను సంబంధిత అధికారులు గుర్తించి మరమ్మతులు చేసి వెంటనే పునరుద్ధరించాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రైస్ మిల్లర్లు పెద్ద మనసుతో రైతు సంక్షేమం కోసం తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని వారిని కోరారు మిల్లుల వద్ద రైతుకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పోలీసులు నిరంతరం పర్యవేక్షించా లన్నారు. ఎంఈఓ లు ఉ పాధ్యాయులతో అత్యవసరసమావేశం ఏర్పాటు చేయాలన్నారు. గ్రామస్థాయిలో ఏ సమస్యలున్నా గుర్తించి సంబంధిత అధికారులకు తెలియచెప్పే బాధ్యతను ఉ పాధ్యాయులు చేపట్టాలన్నారు. అన్ని శాఖల అధికారులతో కలిసి ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేయడం జరుగుతుందని అందులో అధికారులు గుర్తించిన సమస్యలను, చేపట్టిన చర్యలను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని కోరారు. అకాల ఆపద సమయాన్ని ఎదుర్కొనేందుకు అధికారులు పరస్పర సహకారంతో సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ రాజశేఖర్ రాజు, మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్,వ్యవసాయ శాఖ ఇంచార్జ్ ఏ డి ఏ సైదా నాయక్, విద్యుత్ డి ఈ శ్రీనివాసాచారి,మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, వెంకట రమణ చౌదరి, కోశాధికారి గందే రాము,రెవిన్యూ ,పోలీస్ , అగ్రికల్చర్, మున్సిపాలిటీ, ఆర్ అండ్ బి,పంచాయతీ రాజ్,ఎలక్ట్రికల్ శాఖ అధికారులు, ఎంపిడిఓలు,ఎంఈఓలు, మిల్లర్స్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఉర్సు ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**భువనగిరి,అక్టోబర్ 30(ప్రజాజ్యోతి):**
భువనగిరి పట్టణం లో ఉర్సు ఉత్సవాలు, నవంబర్ 2వ తేదీ నుండి నుండి ప్రారంభం అయి 10వ తేదీ,రోజున ముగుస్తాయని యాదాద్రి, భువనగిరి జిల్లా వక్ఫ్ ప్రొటెక్షన్, కమెటీ అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ తెలిపారు. ఈ సందర్భంగా హజరత్ లాల్ శా వలి బాబా దర్గా వద్ద జరిగే ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 2వ తేదీన ఆదివారం సాయంత్రం,6గంటలకు గంజ్ మెమన్,మసీద్ లో గంధం ఊరేగింపు ఉ ంటుందని తెలిపారు. అదే విధంగా 4వ తేదీన మంగళవారం, సాయంత్రం,దర్గా హజరత్, హాజీ,ఉల్ హరమైన్ గంధం ఊరేగింపు ఉంటుందని మరియు,5వ తేదీన బుధవారం జమాలే బహార్ దర్గా గంధం గంధం ఊరేగింపు గంజ్ మెమన్ మసీదు నుండి ప్రారంభం అవుతుందని తెలిపారు.. మరియు 6వ తేదీ గురువారం బురహన్ ఉ ద్దీన్ ఔలియా, గంధం ఊరేగింపు స్థానిక గంజ్ మెమన్ నుండి ప్రారంభం అవుతుందని తెలిపారు. అలాగే 8వ తేదీన హైదరాబాద్ చౌరస్తా వద్ద ఉన్న దర్గా హజరత్ సొంటే పీర్ గంధం ఉ ంటుంది. మరియు 9వ తేదీన సమద్ చౌరస్తా వద్ద హజరత్ లాల్ శా వలి బాబా దర్గా గంధం ఉంటుంది. 10వ తేదీన చెరువు కట్ట వద్ద ఉన్న ఉజాలేషా బాబా దర్గా



గంధం ఉంటుందని. తెలిపారుఈ సందర్బంగా ఇంతియాజ్ మాట్లాడుతూ భువనగిరి పట్టణం లో వివిధ తేదీలలో దర్గా ల వద్ద జరిగే ఉర్సు ఉత్సవాలకు 3రోజుల ముందుగా లైట్లు ఏర్పాట్లు చేయాలనీ అదే విధంగా శానిటేషన్ పనులు నిర్వహించి నీళ్ల సౌకర్యం కల్పించాలని అన్నారు. అలాగే ఉ ర్సు ఉత్సవాలు,జరిగే దర్గాల వద్ద భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేకంగా అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలనీ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని మున్సిపల్ కమిషనర్ ని మాజీ మున్సిపాలిటీ చైర్మన్ ను కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఉర్సు ఉత్సవాలకు అన్ని రకాల ఏర్పాట్లను,పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించానని తెలిపారు. ఈ కార్యక్రమం లో దర్గా ఖాదీమ్ ఎండీ ఇస్తియాక్ అహ్మద్,కమెటీ సభ్యులు ఎండీ ఉస్మాన్,ఎండీ వసీమ్ తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాను వలన నష్టపోయిన రైతులను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

**కోదాడ టౌన్, అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి):**
నియోజకవర్గం పరిధిలోని పలు గ్రామాల్లో మొంథా తుఫాన్ కారణంగా పంట పొలాలు నీట మునిగి కిందపడిపోయినాయి. నష్టపోయిన వరి పొలాలను బీఎస్పీ కోదాడ నియోజకవర్గం ఇంచార్జి నూకల గోపాలస్వామి యాదవ్ పరిశీలించి కన్నీరు మున్నీరై విలపిస్తున్న రైతన్నలను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల దయనీయ పరిస్తితిని



అర్ధం చేసుకొని రైతులు, కౌలు రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు ఆరు కాలం పంటను పండించి కోసుకునే సమయానికి ఈ తుపాను వచ్చి రైతులను ఆర్థికంగా కుంగదీసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ కోదాడ అధ్యక్షుడు కాంపటి వీరస్వామి, రమావత్ జాను, లింగయ్య, జంగయ్య, ఉప్పలయ్య, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లి గ్రామానికి హైలెవల్ బ్రిడ్జి

### ఏళ్ళ తరబడివున్న సమస్యకు ఎమ్మెల్యే పరిస్కారం

### బాలునాయక్ కు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

**చింతపల్లి సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి)**
మండలంలోని గత రెండురోజులుగా



కురిసిన భారీ వర్షాలకు పలు గ్రామాలు నీటితో అతలాకుతలమయ్యాయి. మరికొన్ని గ్రామాలకు వాగులు ఉధృతంగా ప్రవహించడంతో గ్రామాలకు రాకపోకలు పూర్తిగా బంధు కావడంతో గ్రామస్తులు ఇండ్లనుండి బయటకు రాలేని పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్య తెలుసుకున్న ఎమ్మెల్యే బాలునాయక్ గురువారం ఉప్పరపల్లి గ్రామన్ని సందర్శించి గ్రామానికి రాకపోకల సమస్య గురించి గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఉప్పరపల్లి పరిస్థితి మరీ దయనీయంగా ఉందని వానలు వస్తే చాలు గ్రామానికి ఇరువైపుల వాగులు ఉండటంతో రాకపోకలు పూర్తిగా బంధు అవుతాయని గ్రామస్తులు తెలిపారు. వర్షాలు వచ్చిన ప్రతిసారి ఉప్పరపల్లి గ్రామం జలాదిగ్బందంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఏళ్ళ తరబడి గ్రామస్తులను పట్టిపీడిస్తున్న ఈ సమస్యను కచ్చితంగా సమస్య పరిస్కారిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఆరు కోట్ల వ్యయంతో హైలేవల్ బ్రిడ్జి నిర్మాణంచేసి గ్రామస్తులకు రాకపోకలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. త్వరలో



బ్రిడ్జి నిర్మాణ పనులను మొదలు పెట్టె విదంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూసించారు. దీంతో ఉ ప్పరపల్లి గ్రామస్తులు ఎమ్మెల్యే బాలునాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి. ఆర్డిఓ రమణారెడ్డి,ఎంపీడిఓ సుజాత,ఎమ్మార్వో రమాకాంత్ శర్మ,పార్టీ నాయకులు మెండే వెంకటయ్య,మెండే శ్రీను,నెల్వలపల్లి మాజీ సర్పంచి శ్రీనివాస్ రెడ్డి,మెండే భిక్షం,మాజీ ఎంపీటీసీ కొండల్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి

**నాంపల్లి,అక్టోబర్,30(ప్రజా జ్యోతి):**
మంగళవారం రాత్రి నుంచి బుధవారం వరకు ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు మండల వ్యాప్తంగా పంటలు



నష్టపోయాయి. బుధవారం మండలంలోని సిపిఐ(ఎం)మండల కమిటీ ఆధ్వర్యంలో బృందం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా మొంథా తుఫాన్ వర్షం బీభత్సం గా కురిసినది. పత్తి, వరి చేను పంటలు తీవ్రంగా నష్టపోయినాయి. వరి పంట ఐకెపి సహకార సొసైటీ కొనుగోలు కేంద్రాలలో దాన్యము పూర్తిగా తడిసి మొలకలు వస్తున్నాయన్నారు. వారం రోజులు అవుతావున్న కాంట ఇంతవరకు వేయలేదని రైతులు ఆందోళన చెందుతున్నరన్నారు. వర్ష బీభత్సానికి వరి పత్తి ఇతరుల పంటలు వాగులు కాలువలు పొంగిపొర్లుడంతో రవాణా వ్యవస్థ రోడ్లు తెగిపోవడంతో పూర్తిగా నష్టపోయి రైతులు కన్నీరు అవుతున్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. పంట నష్టం పై అంచనా వేసి తక్షణమే నష్టపరిహారం రైతులకు చెల్లించాలని ప్రభుత్వాన్ని అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం, పెరుమాండ్ల రాజు, నరేష్, రైతులు తిరుమని కొండలు, బోదాసు అంజయ్య, బెక్కం శ్రీనివాస్, బేక్యం రమేష్, తిరుమణి రమేష్, బేక్యం నరేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ లో ఎస్ ఎఫ్ ఐ విద్యాసంస్థల బంద్ విజయవంతం

### పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలి

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్ర సైదా నాయక్

**మిర్యాలగూడ, అక్టోబర్ 30,(ప్రజాజ్యోతి):**
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని మిర్యాలగూడ పట్టణంలో గురువారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతం గా జరిగిందని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్ర సైదా నాయక్ అన్నారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రముఖ్యమంత్రి విద్యార్థులకు దొంగ హామీలు ఇచ్చి గద్దినెక్కా రన్నారు. ఆరు సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో 8,150 కోట్ల వరకు స్కాలర్షిప్ ఫీజు, రీయింబర్స్మెంట్ పెండింగ్లో ఉందన్నారు. ప్రైవేటు కళాశాలలో చదివే విద్యార్థులకు సర్టిఫికెట్స్ తీసుకుందాము అంటే ప్రభుత్వం నుండి డబ్బులు రాలేదని విద్యా సంస్థల యాజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదన్నారు. గత నెల రోజుల క్రితం తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు పీజీ కళాశాలలో ఇంజనీరింగ్ కళాశాలలో రాష్ట్రంలో బంద్ కు పిలుపునిస్తే రాష్ట్ర ప్రభుత్వం వారితో చర్చలు జరిపి 1200 కోట్ల రూపాయలను రెండు దఫాలుగా విడుదల చేస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా మోసం చేసిందన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడు తుందన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు




ఎదుర్కొంటున్న విద్యారంగ సమస్యలపై సమీక్ష చేయడానికి విద్యారంగానికి ప్రత్యేక విద్యశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని నియమించాలన్నారు. అలాగే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు జగన్ నాయక్, వాదుద్,ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు న్యామాన్, దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న, కోటేష్, అనిల్ వెంకటేశ్వర్లు,బన్నీ, హనుమంతు,జిల్లా గర్ల్స్ కోకన్వీనర్ ప్రసన్న,నవ్య, కావ్య,కళ్యాణి,పవన్ అంజి, సిపాయి,వంశీ వరుణ్,నాగు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి
- పారిశుద్ధ్య పనుల తీరు పరిశీలన
- మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల తీరు పై ఆరా
- జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 30. (ప్రజాజ్యోతి)** వర్షాల కారణంగా పట్టణంలో పారిశుద్ధ్య పరిస్థితులు ప్రభావితమవుతున్న నేపథ్యంలో మున్సిపాలిటీ పరిధిలో రాజంపేట పారిశుద్ధ్య పనుల తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. మురుగు నీటి పారుదల, చెత్త సేకరణ, రోడ్ల శుభ్రత వంటి అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా నీటి నిల్వలు లేకుండా చూడాలని, చెత్తను సమయానికి తరలించడంతో పాటు, శానిటేషన్ వర్కర్లు పర్యవేక్షణలో ఉండేలా చూడాలని సూచించారు. "వర్షాకాలంలో వ్యాధుల వ్యాప్తిని నివారించేందుకు పారిశుద్ధ్యం అత్యంత ప్రాధాన్యత కలిగినదని అధికారులు, మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి పారిశుద్ధ్యం పై ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల తీరును పరిశీలించారు అనంతరం రాజంపేట లో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల పురోగతిని పరిశీలించి, మాట్లాడుతూనిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని ,త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిబంధనల ప్రకారం నిర్దేశిత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకునేల లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, మార్కౌవుట్ అయిన వివరాలు అధికారులను అడిగి తెలుసుకొని వంద శాతం మార్కౌవుట్ పనులు పూర్తి చేయాలని, బేస్ మెంట్, రూఫ్ , స్లాబ్ స్థాయిల వారీగా పూర్తి అయిన పనులకు సంబంధించి లబ్ధిదారుల ఖాతాలలో బిల్లులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకుని లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ గృహ నిర్మాణాలు పరిశీలిస్తూ లబ్ధిదారులు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులు ఇంటి నిర్మాణాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి,



సంబంధిత అధికారులకు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయినప్పటికీ నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులను ప్రోత్సహించి, త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తిచేయాలని సూచించారు.తదుపరి సారంపల్లి గ్రామంలో ఇందిరమ్మ గృహ లబ్ధిదారుడి ఇంటి నిర్మాణం భూమిపూజ లో పాల్గొన్నారు. కమిటీ సభ్యులతో సమావేశమై, ఇండ్ల నిర్మాణం వేగవంతంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. ఇంకా అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసిన పక్షంలో వారికి కూడా శాంక్షన్ మంజూరు చేస్తామని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో ఫైనాన్షియల్ గా ఇబ్బందులు తలెత్తితే ఐకెపి ద్వారా మహిళా సంఘాల ద్వారా బ్యాంక్ రుణాలు ఇప్పించి లబ్ధిదారులకు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మదన్మోహన్ , పి.డి. హౌసింగ్ శ్రీ జైపాల్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ సి.హెచ్. రాజేందర్ రెడ్డి , డిప్యూటీ తహశీల్దార్, ఆర్.ఐలు, వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల అమరవీరుల వారోత్సవాలు





**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 30** బీబీపేట మండల కేంద్రంలో పోలీసుల అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మహాత్మ జ్యోతి పూలే విద్యార్థులను ప్రధాన వీధుల గుండా ర్యాలీగా తీసుకెళ్లి పోలీస్ స్టేషన్లో విద్యార్థులకు దేశ రక్షణ కోసం మరియు ప్రజల రక్షణ కోసం తీవ్రవాదుల దాడిలో అసువులు బాసిన అమరవీరుల జవానులకు ఆత్మశాంతి కలగాలని ఎస్సై ప్రభాకర్ తెలిపారు. సైబర్ నేరాల పట్ల మరియు బాలికల అత్యాచారాలపై జరిగే నేరాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. యువత చెడు దారిలో వెళ్ళొద్దని ఆదేశించారు. నేరాలకు ఎవరు ప్రోత్సహించ వద్దని పిల్లలకు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో బిబిపేట ఎస్సై ప్రభాకర్ మరియు పోలీస్ సిబ్బంది మరియు మహాత్మ జ్యోతి పూలే పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో అన్నదాతలలో గుబులు











**నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 30 (ప్రజాజ్యోతి)** అకాల వర్షంతో అన్నదాతల్లో గుబులు మొంథా తుఫాను కారణంగా నిజామాబాద్ రూర్ సిరికొండ మండలంలో బుధవారం రాత్రి నుండి ఉదయం 5 గంటల వరకు కురిసిన వర్షానికి కొండూరు కప్పల వాగు వరద పెరిగి తాత్కాలిక రోడ్డు (సర్వీస్ రోడ్డు) తెగిపోయింది. రైతులు పండించిన పంట వర్షానికి తడిసింది. కోయని వరి పంట నేలకొరిగింది. నష్టపోయిన రైతులను ప్రభుత్వంఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. భారీ వర్షాలతో వారి కోతలు నిలిపివేశారు. వరి ధాన్యంపై ప్లాస్టిక్ కవర్లు కప్పి రక్షణ చర్యలు చేపడుతున్నారు. ఇలాగే వర్షాలు ఉంటే వారి ధాన్యం మొలకెత్తడం ఖాయమని రైతులు ఆందోళన చెందుతున్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చి అమ్ముకునే సమయంలో అకాల వర్షాలతో రైతులు నష్టాల్లో కూరుకుపోయే పరిస్థితి ఏర్పడింది. ధాన్యం ఆరబెట్టడానికి కల్లాలు లేక కొండూర్ గ్రామంలో కొందరు రైతులు కప్పల వాగులో వారి ధాన్యాన్ని ఆరబెట్టారు. వర్షం బుధవారం రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తుండడంతో రాత్రి ఒంటి గంట నుండి ఉదయం వరకు ధాన్యాన్ని చీకట్లోనే ట్రాక్టర్ లలో లోడ్ చేసి బయట తీసి పోయడం జరిగింది. ఈ విధంగా వర్షాలు పడడం ఎన్నడు చూడలేమని కొందరు రైతులు వాపోయారు. తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని ప్రభుత్వానికి రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# బైరాపూర్ అభివృద్ధి ఆరోపణలకు ఘాటుగా ప్రతిస్పందించిన మాజీ జెడ్పీటీసీ ద్రోణవల్లి సతీష్

- నేను తప్పు చేసినట్టు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా: మాజీ జెడ్పిటిసి ద్రోణవల్లి సతీష్ ఆరోపణలపై శాసనసభ్యులు స్పందించాలి







**బాన్సువాడ అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి)** బాన్సువాడ నియోజకవర్గంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ ద్రోణవల్లి సతీష్ తనపై వస్తున్న పనులు చేయకుండా బిల్లులు తీసుకున్నారనే ఆరోపణలను ఖండిస్తూ ఘాటుగా స్పందించారు. పనులు చేయకుండా బిల్లులు తీసుకున్నట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటనని సవాల్ విసిరారు. ఆయన మాట్లాడుతూ, 1994 నుండి క్రియాశీలక రాజకీయాల్లో ఉన్నాను. ప్రస్తుత శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి వెంట 2018 వరకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశానన్నారు. ఆయన విజయం కోసం నేను కూడా కష్టపడ్డాను. కానీ, ఆయన కుమారుడితో కొన్ని అనివార్య కారణాల వల్ల దూరమయ్యాను. పార్టీకి దూరమైనా ప్రజల అభివృద్ధి కోసం పని చేయడం ఆపలేదు" అని వివరించారు. బైరాపూర్ పంచాయతీ పరిధిలోని సాంబాపూర్, మల్లాపూర్, నారాయణపూర్ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. "నా అభివృద్ధి పనులు కొందరికి సహించలేక నాపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. వీరి వెనుక ప్రస్తుత శాసనసభ్యుల ప్రమేయం ఉందని అనుమానం కలుగుతోంది" అన్నారు.బైరాపూర్ నుంచి నసుల్లాబాద్ వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు మార్గంలో సొంత ఖర్చుతోనాలుగు లక్షల రూపాయలతో రెండు కల్వర్టులు నిర్మించానని తెలిపారు.

**అభివృద్ధి వివరాలు**

బైరాపూర్ అభివృద్ధికి సుమారు ₹15 లక్షలు తన సొంత ఖర్చుతో చేశారు. చెరువు ముందు రోడ్డు (600 మీటర్లు) కోనకట్ట నుంచి ₹2.5 లక్షలతో పైపులు, ఫార్మేషన్, మొరం వేయించారు. విఠలేశ్వర ఆలయానికి ధ్వజస్తంభం నిర్మాణం కోసం ₹2 లక్షలు (స్వంత ఖర్చు) మరియు డా. శ్రీనివాస్ ₹11,000 సహకరించారు.ఆలయానికి వచ్చే రాజకీయ నాయకులు, ప్రతినిధుల అతిథి సౌకర్యం కోసం ₹4 లక్షలు స్వంతంగా ఖర్చు చేశారు.ఆషాఢ ఏకాదశి నుండి తొలి ఏకాదశి వరకు అన్నదానం కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం ఆయనే నిర్వహిస్తున్నారు.డబుల్ బెడ్ రూం ఇండ్ల (32 ఇళ్లు) నిర్మాణంలో ఇంటింటికి ప్రహరీ కట్టించేందుకు ₹1.5 లక్షలు ఖర్చు చేశారు.13 మంది లబ్ధిదారులు స్వంత జగపై ఇండ్లు నిర్మించుకుంటే 12 మందికి 100 బస్తాల సిమెంట్ తన సొంతంగా ఇచ్చానన్నారు.నడకదారికి షెడ్డు నిర్మాణానికి ₹2.5 లక్షలు (సొంత ఖర్చు) మరియు ₹35,000 గుడి డబ్బుతో నిర్మించారు.విగ్రహాల పునః ప్రతిష్ట కార్యక్రమంలో ₹3.5 లక్షలు ఖర్చు కాగా, అందులో ₹1.5 లక్షలు ఆయన సొంతం. స్మశాన వాటికలో బోరు వేయించడం, చెరువులో పూడిక తీయించి మొరం వేయించడం తన సొంత నిధులతో చేసినట్లు తెలిపారు.

**ఆరోపణలపై సవాల్**

స్మశాన వాటిక కొరకు నాలుగు ఎకరాల భూమి కొనుగోలు చేసి బిల్లులు లేపారనే ఆరోపణలను ద్రోణవల్లి సతీష్



ఖండించారు. "ఇది పూర్తిగా అసత్యం. దీనిపై పోచారం శ్రీనివాస్ రెడ్డి ని అడుగుతున్నాను ఏదైనా బిల్లు ఇచ్చినట్టు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా" అన్నారు. ఆయన తన అభివృద్ధి పనులను ప్రజల ముందుంచి, "ప్రజలే నా బలం. నాపై బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలన్నారు. ఇకపై ఇలా కొనసాగితే చూస్తూ ఊరుకోను" అంటూ హెచ్చరించారు.ద్రోణవల్లి సతీష్ వ్యాఖ్యలతో బైరాపూర్ రాజకీయ వాతావరణం మరోసారి వేడెక్కింది. ఆయన నేరుగా పోచారం వర్గాలపైనే అనుమానాలు వ్యక్తం చేయడం స్థానిక రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది. ప్రజా అభివృద్ధికి చేసిన ఖర్చులు, వ్యక్తిగత నిధుల వినియోగంపై చేసిన వివరాలు ఆయనకు పాజిటివ్ ఇమేజ్ ఇవ్వగలవు. అయితే, ఆరోపణలు వెనుక ఉన్న వాస్తవాలు వెలుగులోకి వస్తేనే ప్రజాభిప్రాయం ఏ వైపు మొగ్గుతుందో అనేది స్పష్టమవుతుంది.

# మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఎస్సై రామకృష్ణ





**నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 30 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలం కుర్దులుపెట్ చౌరస్తాలో గురువారం వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేస్తున్న ఎస్సై జె. రామకృష్ణ. వాహనాలు నడిపేవారు తప్పకుండా హెల్మెట్ ధరించాలి, లైసెన్స్, ఆర్ సి, అందుబాటులో ఉంచుకోవాలి, బండి కాగితాలు తనిఖీ చేసినప్పుడు చూపించాలని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించరాదు, మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవని వాహనదారులకు ఎస్సై రామకృష్ణ హెచ్చరించారు.

# ఐకమత్యంతోనే గ్రామాల అభివృద్ధి

- పెద్ద మల్లారెడ్డిలో పౌరహక్కుల దినోత్సవం - ముఖ్యఅతిథిగా ఎస్ ఐ ఆంజనేయులు




**భిక్కనూరు అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి)** భిక్కనూరు మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామస్తులు ముఖ్యఅతిథిగా ఎస్సై ఆంజనేయులు ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామీణ అభివృద్ధి ఐకమత్యంతోనే సాధ్యపడుతుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా కుల,మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి గ్రామ అభివృద్ధిలో పాల్గొనాలని తెలిపారు. అదేవిధంగా ఎస్సీ ఎస్టీలు వారికి వస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని, ఎటువంటి సమస్య వచ్చినా పోలీసుల సహాయ సహకారాలు తీసుకోవాలని తెలిపాడు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ బాలయ్య, జిపిఓ అశోక్, మాజీ ఎంపీటీసీ రాజలింగం, ఎమ్మార్పీఎస్ రామస్వామి, బాబు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళకు ప్రాణదాతగా కుంభాజీ సుమన్ చారి

**రాజంపేట అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి)** "స్వామియే శరణం అయ్యప్ప" నినాదాలతో సేవా భావంతో ముందుకు వచ్చిన రాజంపేట మండల కేంద్రానికి చెందిన కుంభాజీ సుమన్ చారి అనారోగ్యంతో బాధపడుతున్న



మహిళకు రక్తదానం చేశారు. బాధితురాలు అత్యవసర పరిస్థితిలో రక్తం అవసరమైందని తెలుసుకున్న సుమన్ చారి వెంటనే స్పందించి తన వంతు సహాయంగా రక్తదానం చేశారు. ఆయన చేసిన ఈ సేవా కార్యక్రమం పట్ల స్థానికులు అభినందనలు తెలియజేశారు. సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు అందరికీ స్ఫూర్తిదాయకమని పలువురు అభిప్రాయపడ్డారు.

# సిపి ఆదేశంతో జిల్లాలో స్కూల్ బస్సులు ప్రైవేట్ బస్సుల తనిఖీలు










**నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 30 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ డివిజన్ పరిధిలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐపీఎస్. ఆదేశాల మేరకు గురువారం పోలీస్ శాఖ, మోటార్ వాహనాల శాఖ ఆధ్వర్యంలో స్కూల్ బస్సులు, ప్రైవేట్ బస్సులను తనిఖీ నిర్వహించడం జరిగింది.సంబంధిత అధికారులు వాహనాల పత్రాలు,డ్రైవింగ్ లైసెన్సులు,ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, ఇన్సూరెన్స్, వివరాలను పరిశీలించారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా ఈ తనిఖీలు చేపట్టారని అధికారులు తెలిపారు. నియమాలను ఉల్లంఘించిన వాహనాలపై కేసులు నమోదు చేసి, డ్రైవర్లకు హెచ్చరికలు జారీ చేశామని పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

# జోరుగా సాగుతున్న అక్రమ ఇసుక తరలింపు

- పట్టించుకోని అధికారులు



**కమ్మర్ పల్లి అక్టోబర్ 30, (ప్రజా జ్యోతి).** మెట్‌పల్లి మండలం ఆత్మకూరు గ్రామ పరిసర వాగుల నుండి అనుమతి లేకుండా ఇసుకను అక్రమముగా కమ్మర్‌పల్లి మండల పరిధిలోని చౌట్‌పల్లి, బషీరాబాద్,హసకొత్తూరు గ్రామాలకు ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తూ మధ్యవర్తులు విరివిగా దందా సాగిస్తున్నట్లు సమాచారం. రాత్రి అనక పగలనక వాగు దారుల్లో ట్రాక్టర్లు నిరంతరంగా తిరుగుతుండగా, అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇసుక మాఫియా పుంజుకుంటోంది.కోనాపూర్ వాగు నుండి అమీర్ నగర్, కొనసాంద్రం గ్రామాలకు అనుమతి లేకుండా ఇసుక ను రవాణా చేస్తూ న్నారు. ఇసుక ట్రాక్టర్లు వెళ్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. గ్రామాల రహదారులు ధ్వంసమవుతున్నాయి, పంట పొలాల్లో దుమ్ము కూరుస్తోంది,అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక దందా కారణంగా పర్యావరణానికి నష్టం వాటిల్లుతుందనే ఆందోళన వ్యక్తం అవుతోంది. ప్రజలు అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని, అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని కోరారు.

# గొడవ - ఆత్మహత్య

- మతిస్థిమితం కోల్పోయిన అత్తతో కోడలి గొడవ
- మనస్థాపంతో అత్త ఆత్మహత్య

**భిక్కనూరు అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి)** భిక్కనూరు మండలం జంగంపల్లి లోని లక్ష్మీ నగర్ తండా లో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. శోభ అనే



(57)ఏళ్ల మహిళ గురువారం తెల్లవారుజామున ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఇంట్లో ప్రతిరోజు అత్తా కోడలికి మధ్య జరుగుతున్న గొడవల కారణంగానే మనస్థాపానికి గురై ఈ నిర్ణయం తీసుకున్నట్టుగా తెలుస్తుంది. భర్త నారాయణ పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

# తక్షణమే రైతులను ఆదుకోవాలి

– భారస మండల పార్టీ అధ్యక్షుడు కాముని శ్రీనివాస్



**చిన్నకోడూరు, అక్టోబర్30, (ప్రజా జ్యోతి):** తుఫాన్ ప్రభావంతో పంటలు దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని భారస పార్టీ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ కోరారు. గురువారం నాడు చెలుకలపల్లి గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతుల సమస్యలు తెలుసుకొని తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ధాన్యం తడవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నరు. ప్రభుత్వ యంత్రాంగం వేగంగా స్పందించి రైతులకు తగిన పరిహారం అందించాలని కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ముందుచూపుతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు తరలించిందన్నారు. పాలన మీద అవగాహన లేని కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరితో రైతులు నేడు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా తక్షణమే స్పందించి కొనుగోలు సెంటర్లకు తీసుకువచ్చిన మొక్కజొన్నలు, వడ్లను ఎప్పటికప్పుడు తూకం వేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న ఆయా గ్రామాల రోడ్ల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ములకల కనకరాజు, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు ఉమేష్ చంద్ర, మైలారం మాజీ సర్పంచ్ కాల్వ ఎల్లయ్య, జంగిటి శ్రీనివాస్, దేవయ్య, కార్తీక్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం గళంఎత్తుదాం

– తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ నీరుడి స్వామి



**రాయపోల్, అక్టోబర్30( ప్రజా జ్యోతి):** జనాభా దామాషా ప్రకారం బీసీలకు బీసీలకు 42% రిజర్వేషన్ సాధన కోసం గళం ఎత్తుదామని తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ నీరుడి స్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చట్టసభలో బిల్లు ప్రవేశపెట్టి రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం సాధన కోసం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ హైదరాబాద్ లో నవంబర్ 1 తేదీన తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోదండరాం సదస్సును నిర్వహిస్తున్నారు. బీసీలకు రిజర్వేషన్ల ఉద్యమం మరింత ఉధృతం చేసేదందుకు తెలంగాణ జన సమితి పార్టీ మరో ఉద్యమానికి నాంది పలుకుతుందన్నారు. తెలంగాణ కోసం ప్రొఫెసర్ కోదండరాం ముందుండి తెలంగాణ ఉద్యమాన్ని ఏకతాటిగా ఎలా చేశారో అలాగే బీసీ ఉద్యమాన్ని కూడా ముందుండి నడిపిస్తారు. తెలంగాణ జన సమితి నాయకులు, విద్యార్థులు, బీసీలు నాయకులు బీసీ 42 శాతం రిజర్వేషన్ సదస్సు కోసం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలని నీరుడి స్వామి పిలుపునిచ్చారు.

# నిర్లక్ష్యములో తీవ్ర పారిశుధ్యము

– పట్టించుకోని అధికారులు ప్రజాప్రతినిధులు

– రోగాలభారినదప్రజలు – కాంగ్రెస్ ప్రభుత్వము పరిపాలనపై ప్రజల విమర్శ



**మునిపల్లి అక్టోబర్ 30,(ప్రజాజ్యోతి):** మునిపల్లి మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో గత రెండు సంవత్సరాల నుండి తీవ్ర పారిశుధ్య సమస్యలతో కొట్టు ముట్టాడుతున్నాయి. గ్రామపంచాయతీ కార్యదర్శి,సర్పంచుల ఆధ్వర్యములో నిరంతరము ఇంటింటికి ట్రాక్టర్లతో తిరిగి సేకరించిన చెత్త నేడు ఎవరి ఇంటి దగ్గర వారు వేసుకుంటూ తగులబెట్టుకుంటున్నారు. మరికొందరు ప్రధాన రోడ్ల మీద. ఇరువైపులా పడేస్తున్నారు. నెలల తరబడి పేరుకుపోయిన చెత్త కూలిపోతుంది. వేదికుక్కలకు, పందులకు విష సర్పాలు క్రిమి కీటకాలకు నిలయంగా ఆహారంగా మారుతున్నాయి. తీవ్ర దుర్వాసన వెదజల్లుతున్నాయి. ఈగ,దోమలు స్థైర్య విహారము చేస్తున్నాయి. సీజనల్ వ్యాధులు ప్రబలి నప్పుడు కూడా ఇక్కడ ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రజలు వ్యాధులు ప్రబలి ఆసుపత్రులకు వెల్లివస్తున్నామని ప్రభుత్వం పై ఆరోపిస్తున్నాయి అంటున్నారు. గ్రామ కార్య దర్శులకు, సర్పంచులకు చెప్పితే నిధులులేవని అంటున్నారు. సంభందిత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి మండలములో పేరుకుపోతున్న పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ప్రజలు .ఫోటో. డిమాండు చేస్తున్నారు.

# తక్కడపల్లి నుంచి అల్లాపూర్ వెళ్ళే రోడ్డు పనులను త్వరగా పూర్తిచేయాలి

– నత్తనడకన కొనసాగుతున్న పనులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు



**మునిపల్లి అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి):** మునిపల్లి మండల పరిధిలోని తక్కడపల్లి,అల్లాపూర్ వెళ్ళే రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని ఈ గ్రామాల ప్రజలు ప్రభుత్వానికి కాంట్రాక్టర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు. రోడ్డు పనులను గత వర్షాకాలంలోప్రారంభించి నప్పటికీ కేవలము కంకర వేసి వదిలేశారని ,దీంతో ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బంది పడాల్సివస్తుందని ప్రజలు అంటున్నారు.

# సదాశివపేట నుండి మాలపాడు గ్రామము వరకు రోడ్డు బాగు చేయాలి

**సదాశివపేట' అక్టోబర్ 30(ప్రజాజ్యోతి):** సదాశివపేట మండలం పరిధిలోని మాలపాడు గ్రామము వరకు తారు రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. పెద్ద పెద్ద గుంతలు పడ్డాయి. దారి పొడవున తారు రోడ్డు లేచిపోయింది. దీంతో ప్రయాణికులు తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నారు. అని ప్రజలుఆరోపణలు చేస్తున్నారు. పలుసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు చెప్పిన స్పందించటం లేదని అంటున్నారు. రోడ్డుకు ఇరు వైపుల భారీ ఎత్తులో ముండ్ల చెట్లు కూడా పెరుగుతున్నాయి. రోడ్డుకు కమ్మేస్తున్నాయి. ఈ రోడ్డుద్వార ప్రయాణించాలంటే ప్రజలు జంకుతున్నారు. ఎదురెదురుగా వాహనాలు వస్తే సైడు తీసుకోలేని పరిస్థితి తయారైంది. దీంతో ప్రమాదాలు జరుగుతూ ప్రాణాలను కోల్పోయిన పరిస్థితులున్నాయి అని ఈ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాల నిర్లక్ష్యము చేయడం వల్లనే రోడ్డు భాగుచేయటము లేదని ప్రజల ప్రాణాలు కోల్పోయిన కనికరము లేదని ప్రజలు స్థానిక ఎమ్మెల్యే చింతాప్రభాకర్ ను విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని రోడ్డు బాగుచేసి ప్రజలకు ప్రమాదాలు జరుగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



# మొంథా తూపాన్‌తో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

– మెదక్ పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు ఇల్లెందుల రమేష్



**రాయపోల్, అక్టోబర్ 30( ప్రజా జ్యోతి):** రైతులు ఎంతో కష్టపడి పండించిన పంటలు మొంధా తుఫాన్ ప్రభావం ఫలితంగా రైతుల పంటలు తీవ్రంగా నష్టపోయాయని ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని మెదక్ పార్లమెంటు టిడిపి అధ్యక్షులు ఇల్లెందుల రమేష్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. మొందా తూపాన్ తో పంట పొలాలు కి నీరు వచ్చి చేతికొచ్చిన పంట మొత్తం నాశనం అయ్యిందని దీని వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా సిద్ధిపేట డివిజన్ లో మరియు సదాశివపేట ,కొండాపూర్,నారాయణ్ ఖేడ్,రాయికోడ్ తదితర మండలాల్లో పెద్ద ఎత్తున చేతికొచ్చిన పత్తి ,వరి పంటలు మొత్తం చేన్లలోకి నీరు వచ్చి మొత్తం నాశనం అయ్యి పెద్ద ఎత్తున రైతులు నష్టపోయారని వీరందరికి ప్రభుత్వం తరపున ఎకరాకు కనీసం 20 వేల రూపాయలు చెల్లించి ఆదుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఉమ్మడి జిల్లా లో అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పంట నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని తెలిపారు. మార్కెట్ యార్డులో ధాన్యం వర్షానికి కొట్టుకుపోయిందని కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. రైతులు పండించిన పంటలు వర్షానికి తడిసిపోవడంతో తల్లడిల్లి పోతున్నారని. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని. అలాగే మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లాలోని ఆయా మండలాల పరిధిలో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని లేనిపక్షంలో రైతుల పక్షాన ఉద్యమిస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటే పంట నష్టం జరిగేది కాదని. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర లభించే విధంగా కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.

# రైతులను ముంచెత్తిన మొంథ తుఫాన్







**నంగునూరు అక్టోబర్ 30 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని అక్కనపల్లి ముంద్రాయి పాలమాకుల గ్రామాల తోపాటు నంగునూర్ మండల వ్యాప్తంగా బుధవారం నాడు రోజంతా ఎడతెరిపి లేకుండా భారీగా వర్షం కురవడంతో మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది ఆరుగాలం కష్టపడి పనిచేసే పండించిన పంటలు నోటికి అందుతుందన్న లోపే మొంథ తుఫాన్ రూపంలో వచ్చి రైతులను నిండా ముంచింది దీంతో రైతులకు అపార నష్టం వాటిల్లింది కల్లాలలో అలాగే కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయింది సిద్దన్నపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో అలాగే రోడ్లపై వ్యవసాయ బావుల వద్ద కళ్ళల్లో ఆరబోసిన వరి ధాన్యం మొక్కజొన్న ధాన్యం కొట్టుకుపోయింది ఉన్న కాస్త ధాన్యం తడిసి ముద్దయిపోయింది పూర్తిగా వరి పంట నీట మునిగింది రేపు మాపో కోస్తా మానే సమయానికి అకాల వర్షం రావడంతో తీవ్రంగా నష్టపోయారు నష్టపోయిన రైతులు ఆందోళన వ్యక్తం చేస్తూ కన్నీరు మున్నీరు అవుతున్నారు ప్రభుత్వం వెంటనే స్పందించి పంట నష్టాన్ని అంచనా వేయించి నష్టపరిహారం రైతులకు అందించాలని అలాగే తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు కొన్ని గ్రామాలలో కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన గన్ని సంచులు తడిసిపోయాయి తడిసిన ధాన్యాన్నికీ రైతులే బాధ్యత వహించాలని కొనుగోలు సెంటర్ ఇన్చార్జులు అనడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు కొనుగోలు చేసినప్పటికీ తడిసిన గన్ని సంచులను మళ్లీ ఆరబోయాలని చెప్పడంతో రైతులపై తిరిగి మళ్లీ అమాలి చార్జీలు అదనంగా వేస్తారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కొనుగోలు సెంటర్లో ఇన్చార్జిలో రైతుల ధాన్యం కొనుగోలు చేశాక కూడా లారీలు రాలేదని లోడ్ కాలేదని నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో రైతులకు ఈ నష్టం వాటిల్లింది ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కొనుగోలు సెంటర్లలో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలన్నారు భారీగా తుఫాను రావడంతో మండల పరిధిలోని అక్కినపల్లి పెద్దవాగు పై ఉన్న చెక్ డ్యాములు పూర్తిగా నిండాయ్ అలాగే చెరువులు కుంటలు పూర్తిగా నిండి మత్తడి పడుతున్నాయి అలాగే వివిధ గ్రామాల్లోని వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి.

# గోకులాశ్రమం, సిద్ధాశ్రమాల వ్యవస్థాపకుడి కన్నుమూత

– యోగ, ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా ఆధ్యాత్మికతకు కృషి



**నంగునూరు అక్టోబర్ 30ప్రజా జ్యోతి** సిద్దిపేట అర్బన్ మండలం వెల్కటూరులోని గోకులాశ్రమం, గోశాల, నంగునూరు మండలం మగ్దుంపూర్ లోని సిద్ధాశ్రమం వ్యవస్థాపకులు మధుసూధనార్యులు గురువారం శివైక్యం చెందారు. వెల్కటూర్ గ్రామంలో గోకులాశ్రమం, గోశాల, మగ్దుంపూర్ లో సిద్ధాశ్రమాన్ని 23 ఏళ్ళ కిందట ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా అనేక ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలు చేపట్టి వేలాది మంది శిష్యగణాన్ని సంపాదించుకున్నారు. వెల్కటూర్, మగ్దుంపూర్ లలోని ఆశ్రమాల ద్వారా భక్తి, ఆధ్యాత్మిక భావాలను ప్రజల్లో పెంపొందించేందుకు కృషి చేశారు. ఆయన సతీమణి సరళా మాతతో కలిసి వేల మందికి యోగ, ధ్యానం వంటి వాటిపై శిక్షణ ఇచ్చారు. ఈ ఆశ్రమాల ద్వారా వేల మంది భక్తి, యోగా మార్గాలను అభ్యసించి వారికి శిష్యులుగా మారారు. అచల భక్తి టీవీ చానల్ ద్వారా ఆధ్యాత్మిక ప్రచారం నిర్వహిస్తున్నారు. సిద్దిపేట జిల్లాలో వివిధ గ్రామాలు, పాఠశాలల్లో యోగ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. పలు పాఠశాలకు స్వచ్ఛంధ సంస్థల సహకారంతో బోధనోపకరణాలు, గ్రంథాలయ పుస్తకాలు అందించారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత యోగా తరగతులను నిర్వహిస్తున్నారు. సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నిత్య అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రతి పౌర్ణమి నాడు వెల్కటూర్, మగ్దుంపూర్ గ్రామాల్లో ప్రత్యేక పూజలు అనంతరం అన్నదానం కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. ప్రతి సంవత్సరం అనాథలైన పిల్లలకు దుస్తులు, నోటు పుస్తకాలు అందిస్తున్నారు. సిద్ధిపేట అర్బన్ మండలం వెల్కటూర్, బక్రి చెప్యాల, నంగునూరు మండలం మగ్దుంపూర్, ముంద్రాయి గ్రామాల్లోని పాఠశాలల విద్యార్థులకు వారంలో ఒక రోజు పౌష్టిక అల్పాహారాన్ని అందిస్తున్నారు. అనారోగ్యంతో హైదరాబాద్ లోని కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం మృతి చెందారు. ఆయన పార్థివ దేహాన్ని గురువారం సాయంత్రం వెల్లటూర్ లోని గోకులాశ్రమానికి తరలించి భక్తుల సందర్శనార్థం ఉంచుతారు. భక్తుల సందర్శన అనంతరం గోకులాశ్రమంలో అంతిమ సంస్కారాలు నిర్వహిస్తారు. మధుసూదనార్యుల మృతితో వారి శిష్యులు శోక సంద్రంలో మునిగిపోయారు. వారి మృతి పట్ల మగ్దుంపూర్, బక్రి చెప్యాల, వెల్కటూర్, ముంద్రాయి గ్రామాల్లోని ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దాసరి సుధాకర్, దారం నాగేందర్ రెడ్డి, ముంద్రాతి రమేశ్, బి.ప్రశాంతి, పాకాల రాజయ్య, బందారు ప్రసాద రెడ్డి, సయ్యద్ సంధాని శ్రద్ధాంజలి ఘటించారు.

# రైతులను తక్షణమే ఆదుకోవాలి

– బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం



**సిద్దిపేట అర్బన్, అక్టోబరు 30 (ప్రజాజ్యోతి):** మొ%శీ%థా తుఫాన్ తో నష్ట పోయిన రైతులను ఆదుకొని 25000 ల రూపాయల నష్టపరిహారం అందివ్వాలని సిద్దిపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాల సాయిరాం అన్నారు. బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఇలాంటి తుపాన్ ప్రమాదాల లో మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు లు అధికారులతో కలిసి రైతులకు వెన్నంటి ఉండేవారనిఅన్నారు. సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా మొ%శీ%థా తుఫాన్ ప్రభావం తో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంట వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సుమారు ఆరు లక్షల ఎకరాలకు పైగా పంటలు సాగు జరిగినట్లు అధికారుల అంచనా ఉందన్నారు. మొక్కజొన్న కోసి నెల దాటినా కల్లాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ఆందోళనలో ఉన్నారన్నారు. ఆలస్యంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికి ప్రభుత్వం కొనుగోళ్లు చేపట్టక ధాన్యం మొంథ తుఫాన్ తో తడిసి పోయిందన్నారు. అధికార యంత్రంగం రైతుల కల్లాల వద్దకు వెళ్ళాక పోవడం తో రైతులు ఆందోళనలో వున్నారని వాపోయారు. విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చి అన్ని కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలంటూ కార్యాలయం సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ప్రభాకర్ వర్మ, పిఎసిఎస్ చైర్మన్ చింతల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ వైస్ఎంపీపి అల్లం ఎల్లం , మోహనరెడ్డి , బాల కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నలను ప్రభుత్వమే ఆదుకోవాలి..

**తడిసిన ధాన్యాన్ని షరతులు లేకుండా కొనుగోలు చేయాలి**

**రంగాపూర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి**

**పరిగి, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి) :**



మొంథా తుఫాన్ వల్ల మొక్కజొన్న, వరి, పత్తి అలాగే ఇతర రకాల పంటలు అకాల వర్షాల వల్ల దెబ్బతిని రైతులకు తీవ్ర పంట నష్టం జరిగిందని పరిగి మండలం రంగాపూర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి అన్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి రైతన్నలను ఆదుకునే విదంగా నష్టపోయిన పంటలకు ఎకరాకు 20,000 వేలు చెల్లించాలని, అదేవిదంగా తడిసిన ధాన్యాన్ని ఎటువంటి షరతులు లేకుండా కొనుగోలు చేసి నష్టపోయిన అన్నదాతలకు న్యాయం చేయాలని దీనిపై ప్రభుత్వం వెంటనే ప్రణాళికలు రూపొందించి రైతులకు న్యాయం చేయాలని కోరారు.

## పరిగి పట్టణంలో బంద్ విజయవంతం

**పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ను, ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలి**

**ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చాకలి అనిల్**

**పరిగి, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి) :**
ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం పరిగి పట్టణంలో విద్యా సంస్థల బంద్ విజయవంతం చేయడం జరిగిందని ఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి చాకలి అనిల్, పరిగి నియోజకవర్గం నాయకులు శివ, అరుణ్




మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని పరిగి పట్టణంలో ఉన్న డిగ్రీ, పీజీ, ఇంటర్మీడియట్ కాలేజీలను బందు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం పెండింగ్ స్కాలర్షిప్లను ఫీజు రియంబర్స్మెంట్ లను వెంటనే విడుదల చేయాలని అన్నారు. కళాశాలలో కోర్సు అయిపోయిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండ యజమాన్యం విద్యార్థులను తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ శివ, అరుణ్, రియాజ్, రెహాన్, షోయిన్, సమీర్, షాహిద్, తల్హా, ఇర్ఫాన్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## మాజీఎమ్మెల్యే నారాయణ రావు మహారాజ్ ను కలిసిన సొసైటీ చైర్మన్ ఏఎంసీ చైర్మన్

**బషీరాబాద్ అక్టోబర్ 30ప్రజా జ్యోతి**
బషీరాబాద్ మండలకేంద్రంలో మాజీఎమ్మెల్యే నారాయణరావు మహారాజు నివాసం నందు గురువారం రోజు సొసైటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, ఏఎంసీ చైర్మన్ మాధవరెడ్డి, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ మాణిక్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్



శ్రీనివాసరెడ్డి,శంకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంలో స్థానిక ఎలక్షన్ల గురించి కొన్ని ముఖ్యమైన రాజకీయాలపై పలు అంశాలపై చర్చించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సిరెడ్డి సాయిల్ గౌడ్ పవన్ ఠాకూర్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్ ఫ్లైఓవర్‌పై ఘోర ప్రమాదం

**ద్విచక్ర వాహనదారుడి తలకు తీవ్ర గాయాలు అక్కడికక్కడే మృతి**

**బాలానగర్, అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి) :**
బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఫ్లైఓవర్‌పై గురువారం మధ్యాహ్నం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. బాలానగర్ సీఐ నర్సింహా రాజు తెలిపిన వివరాల ప్రకారం మైత్రివనం కాలనీ, ఓల్డ్ బోయిన్‌పల్లికి చెందిన విష్ణుమొలకల రోహన్ దేవ్ (21) తన ఏప్రిల్లా 660 స్పోర్ట్స్ బైక్‌పై (%ు+08ూ%0770) వేగంగా



ప్రయాణిస్తుండగా ఈ ప్రమాదం జరిగిందన్నారు. అతి వేగం కారణంగా రోహన్ దేవ్ బైక్‌పై అదుపు కోల్పోయి బైక్ మొదట రోడ్డు డివైడర్‌ను ఢీకొని, అనంతరం ఎదురుగా పూల కుండీని బలంగా బలంగా ఢీకొట్టింది. ఈ తీవ్ర ప్రమాదంలో రోహన్ దేవ్ తలకు బలమైన గాయాలు కావడంతో ప్రమాద స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడని తెలిపారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న బాలానగర్ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్టు సీఐ పేర్కొన్నారు.

## ఎస్ హెచ్ ఓ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎస్పీ

**పదిలక్షల నిధులు విడుదల చేసిన ఆదానీ ఫౌండేషన్**

**సైబర్ నేరాలు తగ్గించేందుకు నిఘా పెంచాం**

**మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి**

**తాండూరు అక్టోబర్ 30 ప్రజా జ్యోతి ::** తాండూరు మండలం కరన్ కోట్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఎస్ హెచ్ ఓ భవన నిర్మాణానికి జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి భూమి పూజ చేశారు. గురువారం రోజు జిల ఎస్పీ నారాయణరెడ్డి కరన్ కోట్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ బెల్కటూర్ గ్రామ సమీపంలోని ఆదాని సిమెంట్ కర్మాగారం యాజమాన్యం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా ఆదాని ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో నూతన భవనం నిర్మాణం కోసం పది లక్షల నిధులు విడుదల చేయడం అభినందనీయం అన్నారు. ఆదని ఫౌండేషన్ గ్రూప్ సి ఎస్ ఆర్ డిపార్ట్మెంట్ వ్యాప్తంగా సైబర్ నేరాలు తగ్గించేందుకు ప్రజలకు అవగాహన కలిగించే కార్యక్రమాలు చేపట్టామన్నారు. అలాగే






ప్రతినిధి నాగార్జున తాండూర్, డిఎస్పి బాలకృష్ణారెడ్డి తో కలిసి భవన నిర్మాణానికి భూమి పూజ చేశామని వెల్లడించారు. నూతన భవన నిర్మాణంతో ఫిర్యాదు దారులు, బాధితుల విశ్రాంతి కోసం కూడ ఉప యోగ పడుతుందని చెప్పారు. జిల్లా పోలీసులకు ప్రజలకు ఉండే సంబంధాలతోనే కేసులను త్వరగా ఛేదించవచ్చని గుర్తు చేశారు. ఈ సమావేశంలో రూరల్ సిఐ వై నగేష్, కరణ్ కోట్ ఎస్సై రాథోడ్ వినోద్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డులతో నిరసన

**కోడంగల్ అక్టోబర్ 30**
**ప్రజా జ్యోతి న్యూస్ :**
ఉద్యమ కార్యచరణలో భాగంగా ఈరోజు విద్యావంతులు,మేధావులు,ఉపాధ్యాయులు, పట్టణ పుర ప్రముఖులు, విద్యార్థులు, ఉ ద్యోగస్తులు స్వచ్ఛందంగా ఎవరికి వారు స్థలంలోనే ఏర్పాటు చేయాలని ఈ పోస్ట్ కార్డు ఉద్యమం ద్వారా విజ్ఞప్తి చేస్తావున్నాము! వెనుకకు పడేసిన





కేడిపి జెఏసి ఆధ్వర్యంలో మెడికల్,వెటర్నరీ,నర్సింగ్, సమీకృత గురుకుల పాఠశాలలు అప్పాయిపల్లి, పాత కోడంగల్లో శంకుస్థాపన చేసిన స్థలంలోనే ఏర్పాటు చేయాలని మన ఎమ్మెల్యే,రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి పోస్ట్ కార్డ్ రాసినా కేడిపి జెఏసి నాయకులు, పోస్ట్ కార్డు వ్రాసి ముఖ్యమంత్రి గారికి పంపడం జరిగింది. ఈ సందర్భంగా కేడిపి జేఏసీ కో కన్వీనర్స్ ఎరన్ పల్లి శ్రీనివాస్,మాసాని వెంకటయ్య, వెంకటయ్య మాట్లాడుతూ కొడంగల్ కు కేటాయించిన మెడికల్,వెటర్నరీ,నర్సింగ్, సమీకృత గురుకుల పాఠశాలలు శంకుస్థాపన చేసిన కోడంగల్ ప్రాంతాన్ని ఇంకా వెనుకకు పడుతుందని మాకు కేటాయించిన అభివృద్ధి కార్యక్రమాలను ఇక్కడే నిర్మించాలని పలువురు డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేడిపి జెఏసి నాయకులు పవన్ కుమార్ లహోటి, పల్లె గేరి బసవరాజ్, దొబ్బలి పకిరప్ప, చిన్నయ్య, నవీన్ సింగ్, మదన్, నాగప్ప తదితరులు పాల్గొన్నారరు.

## కాంగ్రెస్ పాలనలోనే ప్రజల జీవితాల్లో మార్పు వస్తుంది

**విద్యావంతుడు, సేవ కార్యకమాలతో ప్రజలకు చేరువైన వ్యక్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్**

**టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం**

**కూకట్ పల్లి, అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్



గెలుపే లక్ష్యంగా నవీన్ యాదవ్ తో కలిసి ఎర్రగడ్డ డివిజన్ లోని ఆనంద్ నగర్, బంజారా నగర్, ప్రేమ్ నగర్, ఓల్డ్ సుల్తాన్ నగర్, జామియా మసీద్, నూర్ మసీద్, న్యూస్ సుల్తాన్ నగర్, నేతాజీ నగర్, రాజీవ్ నగర్ పార్క్ కాలనీలలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మంత్రి దామోదర రాజనర్సింహా, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు డా. ఆర్ భూపతి రెడ్డి, తూడి మేఘా రెడ్డి, జి. మధుసూదన్ రెడ్డి, డా. రాజేష్ రెడ్డి, గణేష్, ఎమ్మెల్సీ దండే విఠల్, టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, ఇన్ ఛార్జ్ చైర్మన్లు ఇనగాల వెంకట్ రామ్ రెడ్డి, చైర్మన్ వరంగల్ కూడా, గుత్తా అమిత్ రెడ్డి, చైర్మన్ తెలంగాణ విజయ డెయిరీ డెవలప్మెంట్, తహర్ బిన్ హమ్దాన్ చైర్మన్ ప్రజలకు చేరువైన వ్యక్తి. అందువల్ల ప్రతి ఓటరును కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కి ఓటు వేయమని, ఆయనను అత్యధిక



ఉర్దూ అకాడమీ కలిసి ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నవీన్ యాదవ్ ను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం వారి బృందంతో గడప గడపకు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందించగల నాయకుడు నవీన్ యాదవ్ మాత్రమే. ఆయన యువ నాయకుడు, విద్యావంతుడు, సేవ కార్యకమాలతో మెజారిటీతో గెలిపించాలని మనవి చేస్తున్నాను అని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో నరసింహా యాదవ్, మస్తాన్ రెడ్డి, సుంకన్న, శేఖర్ గజానంద్, రాము గౌడ్, అహమద్, హర్షద్ సోను, జెల్ల శివ, సతీష్ రెడ్డి, అరుణ్ గౌడ్, రాము, పల్లపు వేణు, జాకిర్ పాషా, సురేందర్, కృష్ణ మూర్తి, స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళా కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు, పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు పాల్గొని నినాదాలతో జోష్ నింపారు.

## శ్రీశ్రీ శ్రీ బీరప్ప స్వామి దేవాలయం ప్రారంభోత్సవం

- విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు హాజరుకానున్న
- ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య
- తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి
- బషీరాబాద్ మండల్ కుర్వ సంఘం ఉపాధ్యక్షుడు మాణిక్ రావు

**బషీరాబాద్ అక్టోబర్ 30 ప్రజా జ్యోతి**
ఖాంజాపూర్ గడ్డ బైపాస్ రోడ్ తాండూర్ నూతనంగానిర్మించిన శ్రీ శ్రీ శ్రీ బీరప్ప స్వామి దేవాలయం ప్రారంభోత్సవం విగ్రహ ప్రతిష్ట మహోత్సవా కార్యక్రమం, తాండూర్ నియోజకవర్గం కురువ భవనం శంకుస్థాపన శనివారం రోజు ఉంటుందని ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి హాజరు కానున్నారని ఈ ఉత్సవాలకు తాండూర్ నియోజకవర్గం వివిధ మండలాల నుంచి బషీరాబాద్



మండల కురువ సంఘం సభ్యులు ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరు రావాలని బషీరాబాద్ మండల కురువ సంఘం ఉ పాధ్యక్షుడు మాణిక్ రావు కోరారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజల మద్దతు

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 50 వేల మెజార్టీతో విజయం సాధిస్తాడు**

**కూకట్ పల్లి, అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి) :**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలందరూ పెద్ద ఎత్తున తమ మద్దతు తెలియజేస్తున్నారని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 50 వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి





రమేష్ పేర్కొన్నారు. మహిళలు, యువకుల మద్దతు కాంగ్రెస్ కి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామన్నారు. జూబ్లీహిల్స్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా రమేష్ గురువారం వెంగళరావు నగర్ డివిజన్ పరిధిలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నవీన్ యాదవ్ కు ఓటు వేసి గెలిపించాల్సిందిగా ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనపై ధ్వజమెత్తారు. ఆ పార్టీ నాయకులు రాష్ట్రాన్ని కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు దోచుకు తిన్నారని విమర్శించారు. ఇప్పటికే జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ ను గెలిపించాలని నిర్ణయించుకున్నారన్నారు. ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు.

## వెంకటేశ్వర స్వామికి తిరుమంజనం

**చేవెళ్ల అక్టోబర్ 30(ప్రజా జ్యోతి):**
చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో శ్రీ దశావతార సహిత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారికి 101వ నవకలశ స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యగారి వెంకట్ ఆచార్యులు మాట్లాడుతూ... శ్రీవిశ్వావసు నామ సంవత్సర కార్తీక అష్టమి గురువారం శ్రవణా నక్షత్ర సందర్భముగా శ్రీ దశావతార సహిత శ్రీ లక్ష్మీ అలమేలుమంగా సమేత శ్రీ



వేంకటేశ్వర స్వామి వారికి అభిషేకం, సహస్రనామ, అర్చన, విశేషముగా లక్ష్మి పద్మావతి శ్రీనివాస కళ్యాణం, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి అని, మీరు చేపట్టే బోయ పనులన్నీ నిర్విఘ్నంగా నెరవేరాలని తంగడపల్లి గ్రామంలో వెంకటేశ్వర స్వామి ఉత్సవం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలోని, అర్చకులు శేషాద్రి, వేణుమాధవన్, తదితరులు గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు..

## సిసి రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు

**కూకట్ పల్లి, అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి) :**
శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని రామ్ నరేష్ నగర్ కాలనీ లో యాభై లక్షల రూపాయల అంచనాతో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం, కాలనీ వాసులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ రామ్ నరేష్ నగర్ కాలనీ రోడ్ నో 12 లో సీసీ రోడ్ నిర్మాణ పనులను దగ్గరుండి పరిశీలించడం జరిగిందని, ప్రజలు కూడా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా డిపార్ట్మెంట్ వారికి సహకరించాలని కోరారు. పలు కాలనీలలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు, మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ



ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళు తు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని పేర్కొన్నారు. అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని ప్రజలకు స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని తెలిపారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదితామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్లు మహదేవ్, దేవి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి :

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్.**

**పోలీస్ అమరవీరుల సంస్మరణ లో బాగంగా రక్తదాన శిబిరం**


జగిత్యాల ప్రతినిధి,అక్టోబర్30,ప్రజాజ్యోతి..
పోలీస్ అమరవీరుల సంస్మరణ లో భాగంగా పోలీసు అమరవీరుల త్యాగలను స్మరిస్తూ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు,బ్లడ్ క్యాంప్ కు ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా డీఎస్పీ లు వెంకటరమణ ,రఘు చంధర్, వివిధ సర్కిళ్ల సి. ఐ లు, ఎస్సై లు మరియు పోలీస్ సిబ్బంది, యువత స్వచ్ఛంద రక్తదానం చేశారు, సుమారు 200 యూనిట్ల బ్లడ్ ను సేకరించడం



జరిగిందని రెడ్ క్రాస్ సొసైటీ తెలిపారు,ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూపోలీస్ అమరవీరులను ఎప్పటికీ మర్చిపోకుండా,నిత్యం గుర్తు చేసుకోవడానికి జిల్లాలో పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పోలీసులు చేపడుతున్న ఇట్టి కార్యక్రమాలకు యువత నుండి అనూహ్య స్పందన రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ద్వారా తాజాగా శరీరంలోకి కొత్త రక్తం ఉత్పత్తి అయ్యి ఆరోగ్యంగా ఉంటామని సూచించారు. కావున ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలనుకాపాడ డటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క రక్తదాన శిబిరంలో పాల్గొని బ్లడ్ డొనేట్ చేసిన ప్రతి ఒక్కరికి పోలీస్ శాఖ తరపున అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీలు వెంకటరమణ ,రఘు చందర్, డాక్టర్ దీపిక, ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ సిరిసిల్ల శ్రీనివాస్, ఎస్ బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సైదులు, వేణు,సి.ఐ లు రామ్ నరసింహ రెడ్డి, రవి, కరుణాకర్, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, యువత పాల్గొన్నారు.

# మైనింగ్ క్వారీ లీజ్ కు, రెన్యువల్ కు అనుమతి తప్పనిసరి ,..

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్.**



జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 30,( ప్రజాజ్యోతి)..
జగిత్యాల జిల్లాలో మైనింగ్ క్వారీ లీజుకు మరియు కొత్తగా మంజూరు కోసం అనుమతి తప్పనిసరి తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తెలిపారు, అత్యంత ఆవశ్యకతమైన జిల్లా సర్వే అనుమతిని పర్యావరణం ,అటవీ, వాతావరణ మార్పుల అనుగుణంగా కేంద్ర మంత్రిత్వ శాఖ, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నివేదిక తయారు చేసినట్లు తెలిపారు ,ఈ డ్రాఫ్ట్ ను ప్రజా అభిప్రాయ సేకరణ కోసం జిల్లా వెబ్సైట్లోjagtial.telangana.gov.inలోపొందుపరిచినట్లు తెలిపారు ,ఈ జిల్లా డ్రాఫ్ట్ పై నివేదిక ను 21రోజులలో జిల్లా మైనింగ్ కార్యాలయంలోఅభిప్రాయాలు తెలుపాలని కోరారు.

# నిండా ముంచిన మొంతా తుఫాన్ ..

**జిల్లా జిల్లావ్యాప్తంగా నష్టపోయిన రైతులు..**

జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 30: (ప్రజాజ్యోతి),
మొంతా తుఫాన్ ప్రభావం తో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో జిల్లా వ్యాప్తంగా రైతులు నష్టపోయారు, ఈ అల్పపీడనం వల్ల





ఏర్పడిన అకాల వర్షాల వల్ల రెండు రోజులుగా రైతులు ఆగమాగం అయ్యారు, కురిసిన వర్షాలతో కోతకు వచ్చిన వరి, పత్తి, మొక్క జొన్న, ఇతర పంటలు నీట మునిగాయి,ఈ సీజన్ లో మొదటి నుంచి రైతన్న లు ఇబ్బందులతోనే వ్యవసాయం చేశారు, ఒకవైపు తెగుళ్ల దాడికి పంటఅంతతమాత్రం గానే,ఉండగా, ఈమొంతా తుఫాన్ ప్రభావం తో కురిసిన వర్షాలు రైతులను నిండా ముంచాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, ఆరుగాలం కష్ట నష్టాల తో పంట పండించిన రైతు కు ఈ తుఫాను ప్రభావంతో కోలుకుని దెబ్బ పడింది,కొంత వరి పంట కోసిన వడ్ల కల్లాలలో చేరడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు,కోయని రైతుల పొలాల్లో వరి నేల మట్టం అయింది,మొత్తానికి మొక్కజొన్న,పత్తి,మిరప, కూరగాయలు తో పాటు మిగితా పంటల పై కూడా తీవ్ర ప్రభావం పడింది,

# ఎస్సీ బాలుర హాస్టల్ పరిశీలించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్..

జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 30,ప్రజాజ్యోతి..
జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపులో గల ఎస్సీ బాలుర హాస్టల్ లో ఇటీవల ఎనిమిదవ తరగతి చదువుతున్న హిమేష్ చంద్ర అనే విద్యార్థికి హాస్టల్ బిల్డింగ్ పై పిడుగు పడి తీవ్ర గాయాలు కాగా , ఎస్సీ బాలుర హాస్టల్ ను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సందర్శించారు,ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన ఎమ్మెల్యే హాస్టల్ లోసౌకర్యాలు గురించితెలుసుకొని,పిడుగు పాటుకు దగ్గం



అయిన గదిని ,వసతి గదులు,వంట గది పరిశీలించారు,విద్యార్థి హిమేష్ చంద్ర హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో మెరుగైన చికిత్స పొందుతూ ఉన్నాడని ప్రాణాపాయం లేదని, విద్యార్థులకు ధైర్యం చెప్పారు,ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ సంపత్ కుమార్,మాజీ కౌన్సిలర్ శ్రీలత రామ్మోహన్ రావు,నాయకులు బాలే శంకర్ దుమల రాజ్ కుమార్, దుమాల గంగారం, సురుగు శ్రీనివాస్,బొల్లి అనిల్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## చాట్ల శంకరయ్య జ్ఞాపకార్థం తిమ్మాపూర్ పాఠశాలలో ప్లేట్ల వితరణ....

**పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కరుణ....**

ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డిపేట మండలం తిమ్మాపూర్ ఎంపీపీ ఎస్ పాఠశాలలో ఈనెల లో అనారోగ్యంతో మరణించిన చాట్ల శంకరయ్య జ్ఞాపకార్థం వారి కూతుర్లు పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజన 50 ప్లేట్లు పంపిణీ చేశారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కారుణ తెలిపారు. ఈ కార్యక్రమంలో చాట్ల శంకరయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# రైతులకు ఇబ్బంది కలిగిస్తే సహించేది లేదు

**మ్యాచర్ 21లోపు వచ్చిన కొనుగోలు చేయండి**
**రైతులకు ట్రాక్కు షీట్ అందించాలి**
**మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న**

జమ్మికుంట, అక్టోబర్30 ( ప్రజాజ్యోతి ):

వడ్ల కొనుగోలు కేంద్రానికి వచ్చిన రైతులకు ఇబ్బందికి కలిగిస్తే సహించేది లేదని జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న అన్నారు. భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో పాత వ్యవసాయ మార్కెట్ లోని వడ్ల కేంద్రాన్ని సందర్శించారు.. రైతులకు బార్దాన్ సంచుల పంపిణీ, వడ్ల మ్యాచర్ పరిశీలనలో ఇబ్బంది పెడితే సహించేది లేదన్నారు. వర్షాలు ఎక్కువగా కురుస్తున్నా నేపథ్యంలో వడ్ల మ్యాచర్ 14 నుండి 21 మధ్య ఎంత వచ్చిన వడ్లను కొనుగోలు చేయాలని రైతులను ఇబ్బందికి గురి చేయొద్దని అధికారులకు పేర్కొన్నారు. సూచించారు. బస్తాలు నింపే క్రమంలో కటింగ్ ల పేరుతో వేధించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వడ్ల బస్తాలు 41కిలోల కంటే ఎక్కువ తూకం




వేయద్దని రైతులు ఈ విషయంలో నిర్లక్ష్యం చేయద్దని సూచించారు. రైతులకు ట్రాక్కు షీట్ ఇస్తేనే వడ్లు మిల్లు కి పంపాలని ,అక్కడికి వెళ్ళాక మిల్లర్లు వడ్ల లో నాణ్యత లోపం ఉందని తూకం లో కోతలు పెడితే తనకు ఫోన్ 9949191274 కి కాల్ చేసి కానీ నేరుగా కలిసి తెలుపాలని కోరారు..

# తుది దశలో ఉన్న ఇండ్లను పూర్తి చేయాలి

- **గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలి**
- **వివిధ దశల్లో ఉన్న ఇండ్లు వేగంగా నిర్మించాలి**
- **ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ – 30 (ప్రజాజ్యోతి)
రాజన్న సిరిసిల్ల జిల్లాలో తుది దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేసి, గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం హౌసింగ్, గ్రామీణ అభివృద్ధి శాఖ, ఎంపీడీఓలు, మండల ప్రత్యేక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో మొత్తం 7918 ఇండ్లు మంజూరు చేయగా, 5361 ఇండ్లకు ముగ్గు పోయడం జరిగిందని, 2042 బేస్ మెంట్ లెవెల్, 1011 గోడల లెవెల్, 962 స్లాబ్ లెవెల్ ఉండగా, 8 ఇండ్లు పూర్తి అయ్యాయని, ఇండ్ల లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో ఇప్పటిదాకా రూ. 49 కోట్ల 85 లక్షల ఆర్థిక సహాయం జమ అయిందని తెలిపారు.నిరుపేదలకు ఇండ్లు ఖచ్చితంగా ఉండాలనే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించిందని వెల్లడించారు. అన్ని మండలాల్లో నిర్మాణం పూర్తయిన ఇండ్లను సాధ్యమైనంత త్వరగా ప్రారంభించేందుకు సన్నాహాలు చేయాలని సూచించారు ప్రతీ మండలంలో వారం రోజుల్లో కనీసం ఒక్కో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించాలని ఆదేశించారు.
విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన కోనరావుపేట మండల అధికారులను అభినందించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించి, అన్ని ఇండ్లను పూర్తి చేసేలా చూడాలని పిలుపు ఇచ్చారు.జిల్లా వ్యాప్తంగా మంజూరైన ఇండ్ల నిర్మాణం కోసం మార్కింగ్ తప్పనిసరిగా చేయాలని, పనులు వేగంగా పూర్తి చేసేలా ద్వారా రుణాలు మంజూరు చేయాలని తెలిపారు.ఇండ్లను వేగవంతంగా పూర్తి చేయడానికి అధికారులు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, వారం తర్వాత మళ్లీ సమీక్ష నిర్వహిస్తాను, వచ్చే సమీక్ష వరకు ప్రగతి





రోజు పర్యవేక్షణ చేస్తూ నివేదిక సమర్పించాలని ఆదేశించారు.లబ్ధిదారులు ఇండ్లు నిర్మించుకోవడం, పనులు వేగవంతం చేసేందుకు అధికారులు స్వయంగా వెళ్ళి వారికి అవగాహన కల్పించాలని సూచించారు.లబ్ధిదారులకు పనులు ప్రారంభించేందుకు అవసరమైన వారికి ఐకేపీ, మెప్మా మహిళా సంఘాల సాధించాలని పేర్కొన్నారు.ప్రతీరోజూ తమ పరిధిలోని గ్రామాలను ఎంపీడీఓ లు సందర్శించి, ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా జరిగేలా పర్యవేక్షించాలని, ఇండ్ల నిర్మాణాలకు సంబంధించిన సామగ్రి ధరల నియంత్రణ, తదితర అంశాలపై యజమానులతో లేబర్ అధికారి సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు.ఇసుకకు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే తహశీల్దార్లతో సమన్వయం చేసుకుని ఇండ్ల నిర్మాణాల ప్రగతిని పెంచాలని, ఇప్పటివరకు ఇండ్ల నిర్మాణాలు ఏయే గ్రామాల్లో ప్రారంభించలేదో దానికి సంబంధించిన వివరాలను గృహనిర్మాణ శాఖ పీడీకి సూచించారు. ప్రతి అధికారి తమ హయాంలో ఇండ్లు నిర్మించి ఇస్తే అది మర్చిపోలేని అనుభూతి అని వివరించారు.
సమావేశంలో డీఆర్డీవో శేషాద్రి, జడ్పీ డిప్యూటీ సీఈఓ గీత, హౌసింగ్ పీడీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి బుగ్గ రాజేశ్వరి తండాలో ఇల్లు కూలింది.

ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి )
ఎల్లారెడ్డిపేట మండలం బుగ్గ రాజేశ్వర్ తండాలో రాత్రి కురిసిన భారీ వర్షానికి అజ్మీర గంగవ్వ పాక్షికంగా ఇల్లు కూలిందని మండల రెవెన్యూ అధికారి ఆర్ఐ శ్రావణ్ ,పంచాయతీ సెక్రెటరీ రమేష్, జిపిఓ లావణ్య పరిశీలించి పంచనామా చేశారు. ఆ కుటుంబానికి సహాయం అందజేయుటకు ప్రభుత్వ నివేదికను పంపిస్తానని ఆర్ ఐ శ్రావణ్ తెలిపారు. వారిని ఆదుకోవాలని ప్రభుత్వానికి గ్రామపంచాయతీ ప్రజలు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.



## బురద మయమైన శ్రీనగర్ కాలనీ శాశ్వత కాలువ నిర్మాణాలు చేపట్టండి

**భాజాపా పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్**

రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 30 ( ప్రజాజ్యోతి)
బుధవారం కురిసిన భారీ వర్షం కారణంగా సిరిసిల్ల పట్టణంలోని శ్రీనగర్ కాలనీ మొత్తం బురదమయమై, రహదారులు నీటమునిగి,



అనేక ఇళ్లలోకి నీరు చేరి ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని కాలువలు మూసుకుపోవడంతో రోడ్లపై కుంటలు ఏర్పడి, పౌరుల జీవన విధానం దెబ్బతిన్నదని ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు శ్రీ దుమాల శ్రీకాంత్ గారు స్పందిస్తూ అన్నారు ఫీవర్ కాలనీలో వర్షపాతం లో తిరుగుతూ ప్రతిసారీ వర్షం కురిసినప్పుడల్లా ఇదే పరిస్థితి పునరావృతమవుతుందని. ఇది స్థానిక అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, శ్రీనగర్ కాలనీతో పాటు పట్టణంలోని సమస్యాత్మక ప్రాంతాల్లో శాశ్వత కాలువ నిర్మాణాలు చేపట్టాలి. ప్రజల ప్రాణాలు, ఆస్తులు రక్షించడం ప్రభుత్వ ధర్మం.అని తీవ్రంగా పేర్కొన్నారు.కొత్తచెరువు నుండి వస్తున్న వరద నీటికి యుద్ధ ప్రాతిపదికన శాశ్వత కాలువ నిర్మాణం త్వరగా చేపట్టాలని డిమాండ్ చేశారు> ప్రజల పన్నులతో నడుస్తున్న ప్రభుత్వం ప్రజల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి. వర్షం ఆగిన తర్వాత కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం అవసరం. ప్రతి వర్షం తర్వాత ప్రజలు బాధలు అనుభవించటం అసహనం కలిగించే విషయం అని శ్రీకాంత్ వ్యాఖ్యానించారు.అలాగే ఆయన హెచ్చరిస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోని ఈ నిర్లక్ష్య ధోరణి కొనసాగితే, భారతీయ జనతా పార్టీ ప్రజలతో కలిసి ఆందోళనకు సిద్ధమవుతుంది.అని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు సూరం వినయ్, దేవరాజు, రామారావు, నరసయ్య, కనకయ్య వెంకట్రావు శ్రీనగర్ కాలనీని సందర్శించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు

# ప్యాక్స్ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఇంచార్జీ కలెక్టర్

- రైతులకు టార్పాలిన్లు కచ్చితంగా అందజేయాలి..
- సన్నరకం ధాన్యం మిల్లర్లు తీసుకోవాలి..
- వర్షం తగ్గిన తర్వాత ధాన్యం ఆరబెట్టాలి..
- వరి కోతలు వాయిదా వేసుకోవాలి..
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

తంగళ్ళపల్లి అక్టోబర్ 30:(ప్రజా జ్యోతి)
అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కచ్చితంగా టార్పాలిన్లు అందజేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంఛార్జి కలెక్టర్ గురువారం పరిశీలించారు.
ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో ధాన్యం కుప్పలు, వడ్ల తేమ శాతం



పరిశీలించి, రైతుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. వర్షాల నేపథ్యంలో రైతులు వరి కోతలు మరో రెండు రోజులు వాయిదా వేసుకోవాలని కోరారు.
వర్షాలు పూర్తిగా తగ్గిన తర్వాత ధాన్యం ఆరబెట్టాలని సూచించారు.
కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని రైస్ మిల్లర్లు అన్ లోడ్ చేసుకునేలా చూడాలని, సన్నరకం వడ్లను కూడా తీసుకునేలా అన్ని చర్యలు తీసుకోవాలని పౌర సరఫరాల శాఖ అధికారిని ఆదేశించారు. రైతులు ఆందోళన చెందవద్దని కోరారు.
కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చంద్ర ప్రకాశ్, తహసీల్దార్ జయంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకుల పాఠశాలలో ఒక్కరోజు యోగా శిక్షణ

వేములవాడ, అక్టోబర్ 30, (ప్రజాజ్యోతి):
వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ తెలంగాణ మైనారిటీ స్కూల్ లో గురువారం ఆయుష్ ఆరోగ్య మందిర్ ఆధ్వర్యంలో ఒక్క రోజు యోగ శిక్షణా తరగతులను గురువారం మెడికల్ అధికారి డాక్టర్ స్వరూప పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ





సందర్భంగా యోగా గురువు ఎలిగేటి కృష్ణ విద్యార్థులకు యోగ ఆసనాలను చేయించారు. విద్యార్థులకు జ్ఞాపకశక్తి పెరుగుటకు, అనులోమ ప్రాణాయామం, జీర్ణ వ్యవస్థ మెరుగు పడుటకు వజ్రాసనం తదితర ఆసనాలను నేర్పించారు.
అనంతరం ప్రిన్సిపల్ పి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు యోగ శిక్షణ ఇవ్వడం వల్ల విద్యార్థుల్లో క్రమశిక్షణ, శారీరక పెరుగుదలకు ఎంత దోహదపడుతుందని అన్నారు. ఇట్టి కార్యక్రమాన్ని పాఠశాలలో నిర్వహించినందుకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ ఎన్ తిరుపతి, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గోశాలలో ఘనంగా గోపాష్టమి

వేములవాడ, అక్టోబర్ 30, (ప్రజాజ్యోతి):
వేములవాడ పట్టణంలోని స్థానిక గోశాలలో గురువారం గోపాష్టమి ఘనంగా నిర్వహించారు. ముందుగా గోమాతలకు పూజ జరిపి, గోగ్రాసం వేశారు. అనంతరం ముఖ్య వక్త, రాష్ట్ర బజరంగ్దళ్ కన్వీనర్ శివరాములు మాట్లాడుతూ ద్వాపర యుగంలో బాలకృష్ణుడు ఐదు సంవత్సరాల వయసులో తండ్రి ఆజ్ఞతో సోదరుడు బలరాములతో కలిసి గోవుల రక్షణ



కోసం మొదటిసారిగా గోవుల మందతో అడవికి వెళ్ళిన రోజు, శ్రీకృష్ణ పరమాత్మ గోపాలుడుగా మారిన రోజు కార్తీక శుద్ధ అష్టమిని గోపాష్టమి అని, ప్రతి సంవత్సరం ఈ రోజున గోపాష్టమి కార్యక్రమాన్ని విశ్వహిందూ పరిషత్ జరుపుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గడప కిషోర్ రావు, నాగుల రాము, గౌరిశెట్టి శ్రీనివాస్, లక్ష్మణ్, సనుగుల భాస్కర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం....

ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 30( ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డిపేట మండలంలోని అగ్రహారం గ్రామపంచాయతీ ఆవరణలో వెంకటాపూర్ హోమో జయం వారి ప్రజ్ఞా క్షేత్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరము గురువారం రోజున 10:30 గంటలకు నిర్వహించారు. ఈ




శిబిరానికి హైదరాబాదు నుండి వైద్యులు డాక్టర్ లక్ష్మీకాంతం బృందం దాదాపు 250 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరము వారికి తగిన మందులు అందించారు. ఈ కార్యక్రమంలో అగ్రహారం గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కల్లూరు మాజీ జెడ్పీటీసీ కట్టా

కల్లూరు అక్టోబర్ 30 ప్రజా జ్యోతి

హైదరాబాద్ జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిని శ్రీమతి మాగంటి సునీత విజయాన్ని కాంక్షిస్తూ హైదరాబాద్, రాజీవ్ నగర్ ఏరియా లో జరుగుతున్న ప్రచారంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ ప్రముఖ



రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, బోయినపల్లి వినోద్ కుమార్, సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆదేశానుసారం ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కల్లూరు మండల మాజీ జెడ్పీటీసీ సభ్యులు కట్టా అజయ్ కుమార్, పుసునూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు. భాల్య మిత్రులు, బంధువులు, లతో కలసి ప్రజలను ఓటు అభ్యర్థిస్తున్నారు.

## గుండెపోటుతో యువకుడు మృతి



కల్లూరు అక్టోబర్ 30 ప్రజా జ్యోతి సత్తుపల్లి శాసన సభ్యులు మట్టా రాగమయి దయానంద్ ముఖ్య అనుచరుడు కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు చెన్నూరు గ్రామానికి చెందిన కొడవటి వెంక టేశ్ వ్వర రావు( కెవిఆ ర్) కుమారుడు కొడవటి వెంకట శేషసాయి ప్రేమ్ కుమార్ వయసు 22 సంవత్సరాలు హైదరాబాద్ స్వగృహం లో రాత్రి 12.30 గంటల సమయంలో గుండెపోటుతో మరణించటం జరిగింది. కల్లూరు మండల కాంగ్రెస్ శ్రేణులు నివాళులర్పిస్తు కె.వి.ఆర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మతిస్థిమితం లేని వ్యక్తికి చేయూతగా మధుబాబు యూత్

సత్తుపల్లి అక్టోబర్30(ప్రజా జ్యోతి)

గంగారం అభివృద్ధి ప్రదాత, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) మధు బాబు కాంగ్రెస్ యూత్ సభ్యులలో ముఖ్య అనుచరుడు కావేటి అప్పారావు జన్మదిన వేడుకలు సందర్భంగా మతిస్థిమితం లేని ఒక యాచకునికి శుభ్రం చేపించి, కటింగ్ చేసి, కొత్త బట్టలు కట్టి ఒక మంచి మనిషిగా తయారుచేసినారు. మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల కాంగ్రెస్ యూత్ సభ్యులు కావేరి అప్పారావు జన్మదినము




సందర్భంగా మతిస్థిమితం లేని ఒక వ్యక్తికి కావేటి జన్మదిన సందర్భంగా వ్యక్తిని నూతన వ్యక్తిగా తయారుచేసి సమాజంలో పరిచయం చేపించారు. ఆయన పుట్టినరోజు ఏదో ఒకటి చేయాలనే తపనతో ఇలా మంచి పని చేయడం పట్ల దాసరి మధుమోహన్ రెడ్డి యూత్ సభ్యులను అభినందించారు. మంచి పని చేయడానికి తాను ఎప్పుడు ముందు ఉంటానని, మా యూత్ సభ్యులు కూడా ఇలా చేస్తుంటే ఎంతో ఆనందంగా ఉందని కొనియాడారు. ఇలా చేయడం పట్ల గ్రామస్తులు వారు చేసే పనులను అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో కోలగట్ల చెన్నకేశవ, ఎస్కే సుభాని, కలపగిరి పోలయ్య, బండారి జగదీష్,మహదేవ వినోద్, సోయం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు సద్వినియోగం చేసుకోండి ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి అక్టోబర్30(ప్రజా జ్యోతి)

ఇటీవల ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, ఎమ్మెల్యే, టాస్క్ సంయుక్తంగా నిర్వహించిన మెగా జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన వారికి గురువారం సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సెలెక్టై పేపర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏదో ఒక ఉద్యోగం చేసుకొని తన కాళ్ళ మీద తాను నిలబడాలి అనే ఉద్దేశంతోటి మెగా జాబు మేళాను ఏర్పాటు చేశామని, ఉద్యోగం



అలాంటిది, ఇలాంటిది అని చూడకుండా ముందు జాబులో జాయిన్ అయి మంచిగా ఉద్యోగం చేసుకుంటుంటే అదే భవిష్యత్తుకు దారి చూపిస్తుందని తెలియజేశారు. మన సిన్సియారిటీ మనల్ని కాపాడుతుందని, మనస్ఫూర్తిగా ఉద్యోగం చేయండి,పదిమందికి చేయూతగా ఉండండి అని అందరికీ ఉద్యోగ బాధ్యతపై విశ్లేషత అందించారు. భవిష్యత్తులో ఇలాంటివి ఇంకా ఏర్పాటు చేస్తామని, రానివారు బాధపడవద్దు అని,ముందు ముందు మంచి రోజులు ఇంకా ఉన్నాయని అందరికీ ఆల్ ది బెస్ట్ తెలియజేశారు. ఆమె వెంట కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు ఉన్నారు.

## హస్తం గుర్తుకు ఓటు వేద్దాం జూబ్లీహిల్స్ నియోజకవర్గం గెలిపిద్దాం డాక్టర్ దయానంద్

సత్తుపల్లి అక్టోబర్30(ప్రజా జ్యోతి)

హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిట శ్రీహరి, రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ జూబ్లీహిల్స్ లోని 121 డివిజన్ లో ఎన్నికల ప్రచారాన్ని గురువారం ముమ్మరం చేశారు. డోర్ టు డోర్ ప్రచారంలో చేసిన సభ్యుడు రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తో కలిసి డోర్ టు డోర్ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ గుర్తుకు ఓటు వేయాలని, కాంగ్రెస్ పార్టీ పాలన ఏర్పడి అతి తక్కువ కాలంలోనే ఎంతో అభివృద్ధి చేశారని,డివిజన్ అభ్యర్థులకు తెలియజేశారు. అభివృద్ధికి జూబ్లీహిల్స్ కేరాఫ్ అవుతుందని, నవీన్ యాదవ్ కు అత్యధిక ఓట్లు వేసి గెలిపించి,అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామని ప్రచారంలో తెలియజేశారు. అభివృద్ధి,సంక్షేమాలు కాంగ్రెస్ పార్టీకి మాత్రమే సాధ్యం అవుతాయని వివరించారు. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటరెడ్డి,నాగ వర్ధన్,సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, మండల పట్టణ అధ్యక్షులు శివ వేణు, గాదె చెన్నారావు, పంది వెంకటేశ్వరరావు, మానుకోట ప్రసాద్,సందీప్ గౌడ్,రాంబాబు,నరసింహ రావు,అడపా అనిల్,దీపక్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ఉన్నారు.

## తుఫాన్ వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి.

### పండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర చెల్లించాలి.

### అఖిలభారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వై ప్రకాష్.

కారేపల్లి,అక్టోబర్ 30, ప్రజా జ్యోతి: మొంద తుఫాన్ వలన గత మూడు రోజులుగా ఈదురు గాలులతో కురుస్తున్న భారీ వర్షాల వలన సింగరేణి మండలంలో వేలాది



ఎకరాలలో రైతులు ఎంతో వేయ ప్రాయాసాలకు ఓర్చి రైతులు సాగు చేసినటు వంటి పత్తి, వరి, మిర్చి మొక్కజొన్న తదితర పంటలకు నష్టం వాటిల్లిందని అఖిల భారత రైతుకు ఈ సంఘం జిల్లా కార్యదర్శి వై ప్రకాష్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రధానంగా రైతులకు యూరియా ఎరువులు సకాలంలో అందక పంటల దిగుబడి పూర్తిగా తగ్గింది, తీరా ఎంతోకొంత పంటలు చేతికి వచ్చే సమయంలో తుఫాను మూలంగా పూర్తిగా రైతాంగానికి నష్టం వాటిల్లింది. ఈరోజు అఖిలభారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ సింగరేణి మండల ప్రతినిధి బృందం పేరుపల్లి, మాదారం గ్రామాలలో పర్యటించి పంటల సర్వే చేయడం జరిగింది. ప్రభుత్వ యంత్రాంగం, వ్యవసాయ అధికారులు యుద్ధ ప్రాతిపదికపై పంటల సర్వే జరిపి మండల వ్యాప్తంగా నష్టపోయిన రైతులను గుర్తించి ఎకరాకు పత్తి కి 30 వేలు మిర్చికి వరికి 50 వేలు మొక్కజొన్నకు 30 వేల చొప్పున ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం చెల్లించాలని,

తడిసిన అన్ని రకాల పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయాలి, మధ్య దళారీల దోపిడీలను అరికట్టాలని, పండించిన అన్ని రకాల పంటలకు ఎం ఎస్ పి గిట్టుబాటు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అనంతరం మండల రెవెన్యూ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసిల్దారికి పంట నష్టాలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోయి శ్రీనివాస్, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, వై జానకి, కావేటి నాగేశ్వర రావు, అలెం గురవయ్య, చంద్రయ్య, శివయ్య, ఎర్రయ్య, నరేష్, రాంబాబు, బాటయ్య, లక్ష్మీ,నాగమణి, బుజ్జమ్మ, సమ్మయ్య, జోగయ్య, వెంకన్న, బైరుమల లక్ష్మయ్య, సమ్మయ్య, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి

- ఫీజు తో సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలి.
- ఎస్ఎఫ్ఐ బంద్ సక్సెస్.
- ఎస్ యఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్

భద్రాచలం టౌన్, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి): భద్రాచలం పట్టణం లోని అని ఇంటర్మీడియట్, ఇంజనీరింగ్, పోస్ట్ గ్రాడ్యుయేట్, ఆల్ ప్రొఫెషనల్ డిగ్రీ విద్యార్థుల సహకారంతో గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ పిలుపులో భాగంగా పట్టణంలో బంద్ విజయవంతంగా జరిగిందని జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీంద్ర అన్నారు. . ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో వున్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలని, ఫీజు బకాయిలతో సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వాలని, సర్టిఫికెట్ ఇవ్వకుండా ఫీజులను డిమాండ్ చేసి వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి గారు ఫీజులు అడిగితే విజిలెన్స్ దాడులు చేస్తామని, బెదిరింపులు చేయటం దుర్మార్గపు చర్య అని ఎస్ఎఫ్ఐ ఈ




చర్యలను వ్యతిరేకిస్తుందని అన్నారు. రియంబర్స్మెంట్ అడిగితే విజిలెన్స్ దాడులు చేయడంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిగ్గుమాలిన చర్య భావిస్తున్నాం అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, తక్షణమే బకాయిలు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేసారు.

గురువారం జరిగిన బంద్ రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కావాలని, విద్యార్థులకు తక్షణమే స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వాలని అన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం రానున్న కాలంలో ఎస్ఎఫ్ఐ ఉద్యమాలకు సిద్ధపడుతుందని హెచ్చరించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గు తెచ్చుకొని విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గద్దం చందు వర్ధన్, దేవా, సందీప్ ,సురేష్ ,కిషోర్, రామ్ కుమార్, సాయి ,తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆమడ దూరంలో సుందరయ్య కాలనీ

### - సుందరయ్య కాలనీని ఐటిడిఏ పీ.ఓ దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలి

భద్రాచలం టౌన్, అక్టోబర్ 30(ప్రజాజ్యోతి) ఐటీడీఏ కు కూతవేటు దూరంలో గిరిజన ప్రజలు అత్యధికంగా నివాసం ఉండే సుందరయ్య కాలనీ అభివృద్ధికి ఆమడ



దూరంలో ఉన్నదని, ఎక్కడి సమస్యలు అక్కడే తిష్ట వేసి సమస్యల వలయంలో చిక్కుకున్నదని సిపిఎం పట్టణ కార్యదర్శి గద్దం స్వామి, జిల్లా కమిటీ సభ్యురాలు, మాజీ వార్డు మెంబర్ సున్నం గంగ లు అన్నారు. సిపిఎం మాస్ లైన్ కార్యక్రమంలో భాగంగా గురువారం సుందరయ్య కాలనీలో స్థానిక సమస్యలపై అధ్యయన యాత్ర నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా క్రితం ఏర్పడిన సుందరయ్య కాలనీ అభివృద్ధికి నోచుకోలేదని, రోడ్లు డ్రైన్లు, కరెంటుస్తంభాలు, తదితర సమస్యలు పేరుకు పోయాయని అన్నారు. మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య గారు, సిపిఎం మాజీ వార్డు మెంబర్ సున్నం గంగ నిధులతో వేసిన రోడ్లు తప్ప ఆ తరువాత ఈ ప్రాంతంలో గ్రామపంచాయతీ నిధులు కేటాయించలేదని విమర్శించారు.. సుందరయ్య కాలనీలో గిరిజనులు అత్యధిక మంది నివాసం ఉంటున్నారని ఐటిడిఏ కి కూత వేటు దూరంలో ఉన్న అభివృద్ధికి నోచుకోకపోవడం శోచనీయమని అన్నారు. ఫార్మేషన్ రోడ్లు లేక వర్షానికి బురదలో నడవడం కూడా ఇబ్బంది అవుతుందని తక్షణమే ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధుల ద్వారా ఫార్మేషన్ రోడ్లు నిర్మించాలని కోరారు. గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గా ఉన్న ఐటీడీఏ పీవో ఈ కాలనీ పై ప్రత్యేక దృష్టి సారించి,నిధులు వెచ్చించి మోడల్ కాలనీగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామపంచాయతీ పరిధిలోని సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 31న గ్రామపంచాయతీ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు ఎస్ డి ఫిరోజ్ పార్టీ సభ్యులు ఏ లక్ష్మీనారాయణ, సక్కుబాయి, నాగమ్మ, రమణ తదితరులు పాల్గొన్నారు...



## ఆసరా పింఛన్ పెంచాలి

### - దళిత ప్రజా సంఘం జిల్లా అధ్యక్షుడు అల్లాడి జయరాజు డిమాండ్

భద్రాచలం టౌన్, అక్టోబర్ 30(ప్రజాజ్యోతి):

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసి రెండు సంవత్సరాలు కావస్తున్న 6 గ్యారంటీలో భాగంగా ఆసరా పెంచుతామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటిదాకా పెంచకపోవడం పెన్షన్ దారులను మోసం చేసినట్టేనని దళిత ప్రజా సంఘం జిల్లా అధ్యక్షుడు అల్లాడి జయరాజు ఆవేదన వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులకు వికలాంగులకు, వితంతువులకు 2000 పెన్షన్ 4000 పెంచినట్లయితే వారి అవసరాలకు ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి ఆసరా పెన్షన్ దారులకు పెన్షన్ పెంచకపోతే దశల వారి ఉద్యమాలు చేస్తామని ఆయన తెలిపారు.

## ఖమ్మం జిల్లా డిసిసి రేసులో న్యాయవాది

కల్లూరు అక్టోబర్ 30 ప్రజా జ్యోతి

కల్లూరు పట్టణానికి చెందిన ఖమ్మం జిల్లా బిసి అధ్యక్షులు మరియు సత్తుపల్లి న్యాయవిభాగంలో సీనియర్ మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పనిచేసిన బీసీ యువ నేత పెద్ద బోయిన రామ నరసింహారావు ఖమ్మం జిల్లా డిసిసి అధ్యక్షుడి రేసులో ఉన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం బి సి నేతగా రిజర్వేషన్ లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిగణలో తీసుకొని జిల్లా అధ్యక్షుని పదవికి ఇస్తే ఆ పదవికి వన్నె తెచ్చే క్రియాశీల వ్యక్తిగా నిరూపించుకుంటానని జిల్లా లోని అన్ని వర్గాల ప్రజలను కార్యకర్తలను నాయకులను సమన్వయం చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ నీ బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాలోత్ రాందాస్ నాయక్.

కారేపల్లి, అక్టోబర్ 30, ప్రజా జ్యోతి:

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపును కాంక్షిస్తూ గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రసారంలో భాగంగా వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ పాల్గొన్నారు ఈ సందర్భంగా మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి విజయం తధ్యమని ఆ వాతావరణం కనిపిస్తుందని అదేవిధంగా రాష్ట్రంలో ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎలా కట్టుబడి ఉందో అదే విధంగా సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో కాంగ్రెస్ పార్టీ ముందంజలో ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజా ఆదరణ మద్దతు మెండుగా ఉందని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు ఆగదు అదేవిధంగా ఈరోజు మేము కొన్ని హోటల్స్, ఇళ్ల దగ్గరికి



వెళ్ళినప్పుడు వారి యొక్క ఆదరణ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుస్తాడని భరోసాని మాకు కల్పించారని అయన అన్నారు.

## నూతన ఎంపీడీవో కుఅభినందనలు తెలిపిన ఈజీఎస్ సిబ్బంది

### జూలూరుపాడు నూతన ఎంపీడీవో పూరేటి అజయ్.

జూలూరుపాడు అక్టోబర్ 30( ప్రజా జ్యోతి)

జూలూరుపాడు నూతన ఎంపీడీవో గా పూరేటి అజయ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల ఉపాధి హామీ సిబ్బంది గురువారం ఎంపీడీవో కార్యాలయంలో అజయ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు కార్యక్రమంలో ఏపీవో రవికుమార్ తో పాటు కృష్ణ ప్రసాద్ ,రవి, టెక్నికల్ అసిస్టెంట్ లు నాగమణి ప్రసాద్,నాగరాజు,జోధా భాయ్ వీరభద్రం. ఫీల్డ్ అసిస్టెంట్లు మూడు రమేష్, రవి ,వీరభద్రం ,షరీఫ్ ,హరికిషన్, బాల్య, నాగేష్ ,నాగమణి ,లక్ష్మి , జగదీష్ ,నరేష్ ,లో ఉన్నారు.




## మొక్కజొన్నను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

గుండాల. ప్రజా జ్యోతి. 30.

మొక్కజొన్నను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరుతూ నవంబర్ ఒకటో తేదీన గుండాల్లో జరుగు ప్రదర్శనను జయప్రదం చేయాలని అఖిలభారత రైతు కూలి సంఘం నేతలు కోరం సీతారాములు పెండేకట్ల పెంటయ్య యాసారపు వెంకన్న లాలయ్య లాలు ఈసం కృష్ణ లు ఒక ప్రకటనలు కోరారు మొక్కజొన్న క్వింటాకు 29 28 ప్రభుత్వం మద్దతు ధర కల్పించాలని గుండాల మండల కేంద్రంలో నవంబర్ 1న జరుగు ప్రదర్శనను జయప్రదం చేయాలని ఈ కార్యక్రమంలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు మధ్య దళారులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు మెంధ తుఫాన్ కారణంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు తడిసిన మొక్కజొన్నను ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి అన్నారు

## అనర్హులకు పోస్టింగ్ ఇచ్చారు..

టేకులపల్లి,అక్టోబర్30,ప్రజాజ్యోతి:

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పైలట్ ప్రాజెక్టు గా ప్రారంభించిన ప్రీ ప్రైమరీ స్కూళ్లలో టీచర్,ఆయా పోస్టుల నియామకాల్లో అనర్హులకు పోస్టింగ్ లు ఇచ్చారని బాధితులు ఆరోపించారు.ఈ నోటిఫికేషన్ రద్దు చేసి అర్హులను నియమించాలని వారు కోరారు. గురువారం మండలంలోని తావుర్యా తండా పంచాయతీ స్టేషన్ తడికలపూడి ప్రాథమిక పాఠశాల వద్ద పలువురు బాధితులు పెద్ద ఎత్తున రెండు గంటలపాటు ధర్నా నిర్వహించారు. స్టేషన్ తడిక లపూడి ప్రీ ప్రైమరీ స్కూల్ టీచర్, ఆయా ఇద్దరు గురువారం విధుల్లో చేరేందుకు రావడంతో పాఠశాల ప్రాంగణంలో వివాదం చోటుచేసుకుంది. ఈ పంచాయతీకి చెందిన తమకు అన్ని అర్హతలున్నా నిబం ధనలకు విరుద్ధంగా ఇతర పంచాయతీల నుంచి టీచర్, ఆయాలను నియమించారని బాధిత అభ్యర్థులు బానోత్ మంజుల,బొర్ర స్వరూపారాణి ఆరోపించారు. ఈ విషయమై ఎంఈఓ జగన్ ను వివరణ కోరగా నియమా నిబంధన ప్రకారమే నియామకాలు చేపట్టడం జరిగింది అని ఆయన తెలిపారు. దరఖాస్తులను అమ్మ ఆదర్శ కమిటీలకు సూచించిన పేర్లను కలెక్టర్ కి పంపించడం జరిగింది అని తెలిపారు.వారు ఎంపిక చేసి వివరాలు పంపిస్తే,కలెక్టర్ నివేదిస్తామని ఆయన పేర్కొన్నారు. కాగా పైలట్ ప్రాజెక్ట్ జిల్లాలో 21 ప్రీ ప్రైమరీ స్కూళ్లను ప్రారంభించ నున్నారు.వీటిలో స్టేషన్ తడికలపూడి ప్రాథమిక పాఠశాల కూడా ఉంది. పాఠశాలల్లో టీచర్, ఆయా పోస్టుల భర్తీకి ఆగస్ట్ 26న నోటిఫికే షన్ విడుదల చేశారు.



# కడెం, స్వర్ణ ప్రాజెక్టుల పరిసరాలకు ఎవరూ వెళ్లరాదు

## కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 30 ,( ప్రజాజ్యోతి ).**




జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కడెం, స్వర్ణ ప్రాజెక్టుల పరిసరాలకు ఎవరూ వెళ్లరాదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నదీ పరివాహక ప్రాంతాలు, వాగులు, లోతట్టు ప్రదేశాలకు ఎవరూ వెళ్లవద్దని, ముఖ్యంగా పశువుల కాపరులు తమ పశువులను నది%-%వాగుల దారుల్లోకి తీసుకెళ్లకూడదని కలెక్టర్ సూచించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులు రక్షణలో భాగంగా అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద నీటితో కడెం, గడ్డెన్న, స్వర్ణ ప్రాజెక్ట్ గేట్లు ఎత్తనున్న నేపథ్యంలో దిగువ గ్రామాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని స్పష్టం చేశారు. నదీ పరివాహక ప్రాంతాల్లోకి చేపలు పట్టేవారు, రైతులు, ఇతరులు వెళ్లకూడదని హెచ్చరించారు. జిల్లా యంత్రాంగం 24 గంటలు అప్రమత్తంగా ఉందని, ఎన్ డి ఆర్ ఎఫ్ టీంలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్ 91005 77132 ను సంప్రదించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్, అక్టోబర్ 30,(ప్రజాజ్యోతి)**

నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు కేదార్ జిన్నింగ్ మిల్లులో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని బీజేఎల్పీ నేత





ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి , జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్ , జాయింట్ కలెక్టర్ కిషోర్ కుమార్ ప్రారంభించారు. పత్తి కనీస మద్దతు ధర క్వింటాల్ కు రూ.8110/- ఉందని తెలిపారు. రైతులు బయట మార్కెట్లో దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ సీసీఐ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పంట కొనుగోలు ప్రక్రియ, తేమ శాతం తదితర అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి నాయకులు మేడిసెమ్మ రాజు, ముత్యం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్ సుంకరి సాయి, తాజా మాజీ కౌన్సిలర్లు, పట్టణ, మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రెబ్బెన మండలంలో విద్యాసంస్థల బంద్ సంపూర్ణం

### డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చాపిడి పురుషోత్తం

**వాంకిడి,అక్టోబర్ 30(ప్రశజాజ్యోతి )**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ ను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ తలపెట్టిన కళాశాల బంద్ పిలుపులో



భాగంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రెబ్బెన మండలంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాలలు బంద్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చాపిడి పురుషోత్తం మాట్లాడుతూ ఆరు ఏళ్లుగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం 1200 కోట్లు విడుదల చేయాలని కోరారు. రాష్ట్రంలో ఆరేళ్ల నుంచి సుమారు 8000 కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం ఫీజులు విడుదల చేయకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్నా అని విమర్శించారు . విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు . వెంటనే ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్లు విడుదల చేసి విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని వారన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు చాపిటి శివ, మండల ఉపాధ్యక్షులు చల్లూరి క్రిష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు

# నష్టపోయిన పంటలకు ఎకరానికి 30 వేలు పరిహారం ఇవ్వాలి

## మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి.. నేలకొరిగిన పంటల పరిశీలన

**మిర్యాలగూడ, అక్టోబర్ 30,( ప్రజాజ్యోతి ):** మొంథా తుఫాను ప్రభావంతో నష్టపోయిన పంట పొలాలకు పరిహారం అందించి ఆదుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మిర్యాలగూడ మండలంలోని గూడూరు గ్రామంలో నెలకొరిగిన వరి పొలాలను పరిశీలించారు.

రైతులను పరామర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను వల్ల రైతులకు తీరని అన్యాయం జరిగిందని అవేదన వ్యక్తం చేశారు. వేలాది రూపాయలు పెట్టుబడిన పెట్టీ పంటలు సాగు చేసుకుంటే ప్రకృతి వైపరీత్యాలతో పంటలు దెబ్బతిని రైతులకు ఆర్థికంగా నష్టం తెచ్చిపెట్టిందన్నారు. పాలు పోసుకొని గింజ గట్టి పడే సమయంలో ఈదురుగాలులు తుఫాను కారణంగా వరి పంటలన్నీ నేలకొరగాయని దీనివల్ల గింజలు రాలిపోయాని తెలిపారు. ఎకరానికి 30 నుంచి 40 వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టారని తీరా పంట చేతికి వచ్చిన సమయంలో తుఫాను కారణంగా పంట నాశనం అయిందని అవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే



వ్యవసాయ అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపించి సర్వే నిర్వహించి నష్టపోయిన రైతుల వివరాలను సేకరించాలన్నారు.ఎకరానికి 30 వేల పరిహారం అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తడిసిపోయిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేసి ఆదుకోవాలన్నారు. రైతుల కష్టాలు తీర్చేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవా లన్నారు. ఈ కార్యక్రమం లో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవి నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులుపిల్లుట్ల సైదులు,గిరిజన సంఘం మండల అధ్యక్షుడు రవీందర్ నాయక్,సిపిఎం శాఖ కార్యదర్శి సత్యనారాయణ, బదావత్ శీను, మోతిలాల్, రవి,మానేందర్, శేఖర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి పంట అమ్మకంలో రైతులకు ఇబ్బందులు కలగకూడదు

## ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 30(ప్రజాజ్యోతి ):** పత్తి పంట అమ్మకంలో రైతులకు



ఇబ్బందులు కలగకూడదని నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని కేదార్నాథ్ జిన్నింగ్ మిల్లులో ఎమ్మెల్యే ,జిల్లా కలెక్టర్ తో కలిసి పత్తి కొనుగోలు కేంద్రాన్ని రిబ్బను కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రైతులందరికీ ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరను అందించాలని పేర్కొన్నారు. తేమ నిర్ధారణ పారదర్శకంగా జరగాలని చెప్పారు. రైతులకు తమ పంటను అమ్మేందుకుగాను కపాస్ కిసాన్ యాప్ స్లాట్ బుకింగ్ గురించి అవగాహన కల్పిస్తూ ఉండాలని చెప్పారు. పత్తి పంట కొనుగోలులో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు సమయానికి పత్తి పంట కొనుగోలును పూర్తి చేస్తూ ఉండాలని సూచించారు. తేమశాతం లేని పంటను తీసుకువస్తే రైతులు మద్దతు ధర పొందవచ్చునని తెలిపారు. పత్తి పంట కొనుగోలు విధానాన్ని కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలించారు. అంతకుముందు పత్తి పంట కొనుగోలు ప్రారంభోత్సవానికి వచ్చిన కలెక్టర్, ఎమ్మెల్యేలకు జిన్నింగ్ మిల్లు నిర్వాహకులు పూల మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, జిల్లా



మార్కెటింగ్ అధికారి గజానంద్, వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్, ఇతర అధికారులు, సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు. నాణ్యమైన పత్తి పంటకు రైతులందరికీ మద్దతు ధర లభిస్తుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పత్తి పంట కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని వివరించారు. పత్తి రైతులందరికీ ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం మద్దతు ధర అందివ్వాలని అన్నారు. రైతులు పండించిన పంటను మొత్తం సిసిఐ ( కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ద్వారానే సేకరించాలని అన్నారు. ఆ విధంగా రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. రైతులు పంటను అమ్మిన వెంటనే వారి



ఖాతాల్లోకి డబ్బులు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వివరించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లను చేయాలని సూచించారు. పత్తి పంటను అమ్మేందుకు వచ్చిన రైతుతో మాట్లాడుతూ, సాగు చేసిన విస్తీర్ణం, పంట పెట్టుబడి, దిగుబడి, తదితరాంశాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పత్తి పంటకు క్వింటాకు 8 వేల 110 రూపాయల మద్దతు ధర అందిస్తుందని అన్నారు. పత్తి రైతులు తాము పండించిన పంటను ప్రభుత్వం నిర్ణయించిన తేమశాతం ప్రకారం అమ్మి, మద్దతు ధరను పొందాలని పేర్కొన్నారు. ప్రైవేటుకు తమ పంటను అమ్మి, రైతులు నష్టపోవద్దని సూచించారు. రైతులు కపాస్ కిసాన్ యాప్ ద్వారా పంట అమ్మకానికి సంబంధించి స్లాట్ బుక్ చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ అధికారి గజానంద్, వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్, ఇతర అధికారులు, సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# శతాబ్దాలుగా నీతి, నిజాయతీల ఆవశ్యకత భారతీయ ఆత్మలో మమేకమై ఉంది

### విజిలెన్స్ నిత్య జీవితంలో భాగంగా కావాలి- ప్రతి అంశాన్ని మానవీయ కోణంలో చూడాలి

### దోషులను పట్టుకోవడమే కాదు, తప్పులను ముందుగానే నివారించడమే నిజమైన విజిలెన్స్

**మంచిర్యాల, 30 అక్టోబర్(ప్రజాజ్యోతి ):** ప్రతీ వ్యక్తి కేవలం వృత్తి జీవితంలోనే కాకుండా నిత్య జీవితంలోనూ నీతి,



నిజాయతీల అత్యున్నత ప్రమాణాలను పాటించినప్పుడే అన్ని వ్యవస్థలు సక్రమంగా పనిచేయడమే కాకుండా ప్రజలకు పారదర్శక సేవలు అందించడం సాధ్యమవుతుందని రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్సుమెంట్ డైరెక్టర్ జనరల్, ఎక్స్ అఫీషియో ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీమతి శిఖా గోయల్ అన్నారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా హైదరాబాద్ సింగరేణి భవన్ లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. భారతీయ ఇతిహాసాలతోపాటు శతాబ్దాలుగా వస్తున్న వారసత్వ విలువల్లోనూ సత్య, ధర్మ మార్గంలో వెళ్లాల్సిన ఆవశ్యకతను ప్రబోధించిన విషయాన్ని ఆమె గుర్తుచేశారు. విజిలెన్స్ వారోత్సవాలను కేవలం వారం రోజులకు పరిమితం చేయకుండా అన్ని రోజులు కూడా నిబద్ధతతో పనిచేయాలన్నారు. నీతి, నిజాయతీ, పారదర్శకత పాటించడం వల్ల కష్టాలు మాత్రమే మిగులుతాయని, పనులు పూర్తి కావన్న అపనమ్మకాన్ని దూరం చేసుకోవాలన్నారు. ప్రతీ ఒక్కరూ ప్రతీ అంశాన్ని మానవీయ కోణంతో చూడాలని, నిజాయతీతో పనిచేయడం ద్వారా ఢిల్లీ మెట్రో రైలును సకాలంలో, తక్కువ ఖర్చుతో పూర్తి చేయగలమని శ్రీధరన్ నిరూపించారన్నారు . సహకార రంగంలో పారదర్శకతను పాటించడం ద్వారా అమూల్ ద్వారా క్షీర విప్లవాన్ని సృష్టించిన కురియన్లు కూడా నైతిక విలువలకు గొప్ప నిదర్శనమని, ఇలా ఎందరో వ్యక్తులు నిజాయతీతో సేవలు అందించి ప్రజల మన్ననలు అందుకున్నారని తెలిపారు. అదే సమయంలో నిజాయతీగా ఉంటూ పనులు చేయకపోవడం కూడా నేరమే అని, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ పౌరులకు పారదర్శక సేవలు అందించడం ద్వారా అవినీతిని కట్టడి చేయడానికి ఆస్కారం ఉంటుందన్నారు. విజిలెన్స్ అంటే ప్రతీ ఒక్కరినీ నేరస్థులుగా చూడటం, నేరస్థులను పట్టుకోవడం కాదని, నేరం జరగకుండా, ఎవరూ నేరం చేయడానికి సిద్ధపడకుండా పకడ్బందీ వ్యవస్థను ఏర్పాటు చేయడమే విజిలెన్స్ ముఖ్య ఉద్దేశమని, నిజాయతీగా పనిచేసిన వారి గొప్పతనం గురించి సమాజం ఎప్పుడూ గుర్తుంచుకుంటుందన్నారు . ఆత్మ సంతృప్తి కోసం అంతరాత్మను వంచించుకోకుండా పనిచేయాలని పిలుపునిచ్చారు. దేశానికి వెలుగులు పంచుతున్న సింగరేణి ఉద్యోగులను ఉద్దేశించే అవకాశం కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ అధ్యక్షోపన్యాసం చేశారు . సింగరేణి 136 ఏళ్ల ప్రస్థానంలో సాధించిన విజయాలను, సింగరేణి ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో చేపడుతున్న విస్తరణ ప్రణాళికలను, సింగరేణిలో మహిళా సాధికారత కోసం చేపట్టిన చర్యలను వివరించారు. అనంతరం శ్రీమతి శిఖా గోయల్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, తిరుమల రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్ మెంట్ మరియు చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి వెంకన్న, జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్, అన్ని ఏరియాల జీఎంలు, కార్పోరేట్ జీఎంలు, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

# టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ జాయింట్ కన్వీనర్ గా రాజేష్

**జన్నారం, అక్టోబర్30(ప్రజాజ్యోతి)**



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ డిపార్ట్మెంట్ జాయింట్ కన్వీనర్ గా జన్నారం మండలం కామన్ పల్లి గ్రామానికి చెందిన కత్తెరపాక రాజేష్ నియామకమయ్యారు. ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ నగరగిరి ప్రీతమ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా ఎస్సీ డిపార్ట్మెంట్ జాయింట్ కన్వీనర్ గా నియామకమైన కత్తెరపాక రాజేష్ మాట్లాడుతూ పార్టీ ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ,టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ల ఆకాంక్షలను నెరవేర్చడానికి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని, తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పజెప్పిన ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ నగరగిరి ప్రీతంపూర్ రుణపడి ఉంటానని అన్నారు.

# జూబ్లీహిల్స్‌లో గెలుపే లక్ష్యం



మూడవపేజీ తరువాయి..

రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఇలాంటి వేళ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2023 ఏడాది చివరిల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా అజారుద్దీన్ బరిలో నిలిచి.. రెండో స్థానంలో నిలిచారు. ఈ నేపథ్యంలో అజారుద్దీన్‌తోపాటు తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొ. కొదండరామ్‌ను గవర్నర్ కోటాలో శాసనమండలికి పంపాలని రేవంత్ ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు సంబంధించిన దస్త్రాన్ని గవర్నర్‌కు పంపింది. కానీ దీకి గవర్నర్ ఆమోదం లభించలేదు. దీంతో అజారుద్దీన్‌కు తొలుత మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంది. దీనికి బీఆర్ఎస్, బీజేపీలో మోకాలడ్డుతు న్నాయంటూ కాంగ్రెస్ పార్టీ ఆరోపణలు గుప్పిస్తోంది. అయితే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు నవంబర్ 11వ తేదీన జరగనున్నాయి. ఈ ఎన్నికల ఫలితాలు నవంబర్ 14న వెలువడనున్నాయి. అయితే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించేందుకు బీజేపీ ఎత్తులు వేస్తోందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. అందులో భాగంగానే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి బీఆర్ఎస్ సరెండర్ అయిందని.. ప్రస్తుతం జూబ్లీహిల్స్ ఎన్నికల్లో సైతం బీఆర్ఎస్‌కు బీజేపీ సరెండర్ అయిందని ఆరోపించారు. ఆ క్రమంలోనే బీఆర్ఎస్‌కు లబ్ధి చేకూర్చేందుకే అజారుద్దీన్‌పై ఎన్నికల కమిషన్‌కు బీజేపీ ఫిర్యాదు చేసిందని తెలిపారు. అజారుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం జరగకుండా ఉండేందుకు గవర్నర్‌పై బీజేపీ ఒత్తిడి తెస్తోందని విమర్శించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెలుపల ఎన్నికల కోడ్ లేదన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967